Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 94 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 14 - 10 - 2025


94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## భారత ప్రభుత్వ ఈ మెయిల్స్ ఇక జోహో ద్వారానే..




**ఇంటర్నెట్ డెస్క్:** భారతదేశంలో ఇప్పటి వరకూ అధికార, అనధికార ఈ మెయిల్ సేవల కోసం ముఖ్యంగా జీమెయిల్‌పై ఆధారపడ్డాం. అయితే, ఆ స్థానంలో ఇప్పుడు స్వదేశీ సంస్థ అయిన జోహో వచ్చింది. ఇక మీదట భారత ప్రభుత్వ ఈ మెయిల్ సేవలన్నీ జోహో మెయిల్ ద్వారానే జరుగబోతున్నాయి. 20 భద్రతా ఆడిట్ల తర్వాత భారత ప్రభుత్వం తమ జోహో మెయిల్ సేవల్ని అంగీకరించిందని జోహో కార్పొరేషన్ కంపెనీ సహ–స్థాపకుడు శ్రీధర్ వెంబు తెలిపారు. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్‌ఐసి) నిర్వహించిన అన్ని ఆడిట్లలో తమ జోహో మెయిల్ సేవలు విజయం సాధించాయని, ఇది చాలా సంతోషకరమైన విషయమని శ్రీధర్ ప్రకటించారు. 2023లో మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మీతీ) జారీ చేసిన టెండర్‌లో జోహో మెయిల్ విజేతగా నిలిచిందని శ్రీధర్ వెల్లడించారు. దీని వెనుక 15 నుంచి 20 వరకు భద్రతా ఆడిట్లు జరిగాయన్నారు. ఈ ఎంపిక ఆషామాషీగా జరుగలేదని, 'మా కోడ్, డేటా సెంటర్లు, భద్రతా పద్ధతులు అన్నీ పరిశీలించేందుకు విస్తృత ఆడిట్లు జరిగాయని ఆయన చెప్పారు. ఎన్‌ఐసి టీమ్ అన్ని భద్రతా పరీక్షలు నిర్వహించాకే తమ సంస్థని ఎంపిక చేసిందన్నారు. ప్రస్తుతానికి 15 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు జోహో సిస్టమ్‌లో చేరారని శ్రీధర్ పేర్కొన్నారు. 2025 జులైలో జరిగిన గ్లోబల్ డేటా లీక్ ఘటన తర్వాత, భారత ప్రభుత్వం @mail.gov.in డొమైన్‌కు మారమని సిఫార్సు చేసిందన్న విష యాన్ని ఆయన గుర్తు చేశారు. జోహో ఎంపిక కేవలం స్వదేశీ సంస్థనే ఉద్దేశ్యంతో జరిగింది కాదని, ముమ్మాటికీ మెరిట్ ఆధారం గానే ఎంపికైందని శ్రీధర్ స్పష్టం చేశారు. అటు, ఇండియాలోని ప్రైవేట్ సెక్టార్‌లో కూడా ఈ మెయిల్స్ కోసం జోహోను ఎక్కువగా ఎంపిక చేస్తున్నారని శ్రీధర్ అన్నారు. దాదాపు 1.5 మిలియన్లకు పైగా వినియోగదారులు ఇప్పుడు జోహోని వాడుతున్నారని తెలిపారు. దీనిపై మీతీ సెక్రటరీ ఎస్ కృష్ణన్ కూడా స్పందించారు. మెరిట్ ఆధారంగా భారతీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం మా లక్ష్యమని ఆయన అన్నారు. ఈ విజయం జోహోను భారతీయ సాఫ్ట్‌వేర్ రంగంలో 'నేషనల్ చాంపియన్'గా మార్చిందన్నారు. దేశంలోని 33 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు జోహో మెయిల్ భద్రతతో కూడిన మెయిల్ సేవలు అందించడంతో, డిజిటల్ ఇండియా లక్ష్యాలకు ఇది మరో బలమైన అడుగుగా ఆయన అభివర్ణించారు.

## మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు





**అమరావతి, (రాజధాని వార్తలు):** భూములిచ్చిన రైతులతో కలిసి భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి. ఉదయం 9.54 గంటలకు భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి. వేదమంత్రోచ్చారణల మధ్య భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు. సీఎంకు పూర్ణ కుంభ స్వాగతం పలికిన పండితులు. రాజధాని పనులు రీ–స్టార్ట్ అయ్యాక ప్రారంభమైన తొలి ప్రభుత్వ భవనం. భవనాన్ని ప్రారంభించిన అనంతరం పరిశీలిస్తోన్న ముఖ్యమంత్రి, భవన నిర్మాణ తీరును వివరిస్తోన్న మంత్రి నారాయణ. జి+7 భవనంతో పాటు మరో నాలుగు పిఇబి భవనాలు నిర్మించిన ప్రభుత్వం. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా నిర్మాణాలు చేసిన ప్రభుత్వం. భవనం ప్రారంభానికి ముందు భూములిచ్చిన రైతులతో మాట్లాడిన ముఖ్యమంత్రి. రైతులు భూములిచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారన్న సీఎం. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు. సీఆర్డీయే కార్యాలయం ప్రారంభం అనం తరం సీఎం చంద్రబాబు నాయుడు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశాం. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నాం... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళిక లకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమాన పడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. సీఆర్డీయే కార్యాలయం ప్రారంభం అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం.

రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్ర మంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడుతూ.. వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. అప్పటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలేమైనా ఉంటే నేను బాధ్యత తీసుకుంటాను. త్వరలోనే భూములిచ్చిన రైతులతో సమావేశమవుతా. రాజధాని అమరావతిలో సీఆర్డీయే కార్యాలయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ప్రతి ఫ్లోర్‌లోకి వెళ్లి పరిశీలించారు. అనంతరం సీఆర్డీయే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, పొన్నూరు ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్.విశ్వనాథన్ సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్‌కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపొలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్.విశ్వనాథన్‌ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్‌గా, నరసాపురం సబ్ కలెక్టర్‌గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్‌కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు



స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు.

## ఆదాయ వనరుల సమీకరణపై ఏపీ ప్రభుత్వం కసరత్తు




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆదాయ వనరుల సమీకరణపై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆదాయ వనరుల సమీకరణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలని గుర్తించేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఆరుగురు మంత్రులతో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యుడిగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు. జీవోఎం సభ్యులుగా మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, జీవోఎం సభ్యులుగా మంత్రులు కందుల దుర్గేశ్, వంగలపూడి అనితలని కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో ఆదాయ వృద్ధికి ప్రత్యామ్నాయ చర్యల గుర్తింపు, అమలుపై చర్చించాలని ఆదేశాలు జారీ చేసింది. నెలవారీ ఆదాయాలను, లక్ష్యాలతో పోల్చి సమీక్షించాలని ఆజ్ఞాపించింది. ఆదాయ పని తీరును మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన సంస్కరణలపై సిఫార్సు చేయాలని దిశానిర్దేశం చేసింది. ఏపీ ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన మార్పులు, సాంకేతికత అమలుపై సిఫార్సులు చేయాలని మార్గనిర్దేశం చేసింది. ఆదాయ వనరుల పెంపు కోసం పరిపాలనా పరంగా బలోపేతం చేయడంపై చర్చించాలని సూచించింది. ఆదాయ వనరుల పెంపు కోసం చట్టాలు, నియమాలు, విధానాలకు సవరణల అవసరాన్ని సమీక్షించాలని ఆదేశాలు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం. పలు ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం, బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని ఆజ్ఞాపించింది. పలు ప్రభుత్వ విభాగాల్లో విధాన పరమైన అడ్డంకులని పరిష్కరించాలని సూచించింది. స్వర్ణాంధ్ర – 2047 దార్శనికతకు అనుగుణంగా మధ్యస్థ, దీర్ఘకాలిక ఆదాయ వ్యూహాలపై దిశానిర్దేశం చేయాలని ఆదేశించింది. పని తీరుపై సమీక్ష, కొత్త చర్యలపై చర్చ, అడ్డంకుల పరిష్కారం కోసం ప్రతినెలా సమావేశం కావాలని ఆదేశించింది. మంత్రుల బృందం ఎప్పటికప్పుడూ ప్రభుత్వానికి సలహాలు, నివేదికలు, సిఫార్సులు చేయాలని ఆజ్ఞాపించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖకు ఏపీ సీఎస్ కె. విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

## తాజ్ మహల్ కాంప్లెక్స్ వద్ద అగ్నిప్రమాదం

**ఆగ్రా:** ఆగ్రాలోని ప్రఖ్యాత తాజ్ మహల్ క్లాంప్లెక్ దక్షిణ ద్వారం వద్ద స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రధాన డోమ్‌కు 300 మీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది. కట్టడం దక్షిణ ద్వారం వద్ద దట్టమైన నల్లటి పొగలు ఎగసిపడటంపై స్థానికులు, అధికారులు ఆందోళనకు గురయ్యారు. అయితే మంటలను వెంటనే అదుపు లోనికి తెచ్చారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ఈ ఘటన చోటుచేసుకున్నప్పటికీ సోమవారం నాడు ఇది వెలుగుచూసింది. సదరన్ గేట్ సమీపంలోని ఛాంబర్స్ మీదుగా వెళ్లే ఎలక్ట్రిక్ లైన్‌లో షార్ట్ సర్క్యూట్ వల్లనే మంటలు చెలరేగినట్టు ప్రాథమిక సమాచారం. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది వెంటనే ఈ సమాచారాన్ని ఏఎస్ఐ అధికారులు, టోరెంట్ పవర్ అధికారులకు తెలియజేశారు. దీంతో టోరెంట్ టెక్నికల్ టీమ్ వెంటనే ఘటనా స్థలికి చేరుకుని ఎలక్ట్రిక్ లైన్‌ను డిస్‌కనెక్ట్



చేశారు. రెండు గంటల సేపు విద్యుత్ సరఫరాను నిలివేసి రిపైర్ వర్క్ చేపట్టారు. అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. తాజ్ కట్టడానికి ఎలాంటి నష్టం జరగలేదని పూర్తి సురక్షితంగా ఉందని అధికారులు ధ్రువీకరించారు. కాగా, 2018 నుంచి తాజ్ మహల్ దక్షిణ ద్వారం నుంచి ప్రయాణికుల ఎంట్రీని అనుమతించడం లేదు.

## సాక్షికి ఏపీ పోలీసుల నోటీసులు.. ఎందుకంటే..




**అమరావతి, (రాజధాని వార్తలు):** అసత్య ప్రచారం చేస్తున్న సాక్షి మీడియాకి నోటీసులు పంపించింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం. కల్తీ మద్యంతో మరణాలు అంటూ అసత్య వార్తలని వండి వార్చింది జగన్ మీడియా సంస్థ సాక్షి. ఈ మేరకు ఆధారాలు చూపాలంటూ సెక్షన్ 179 (1) ప్రకారం నోటీసులు జారీ చేశారు ఏపీ పోలీసులు. సాక్షి యాజమాన్యంతో పాటు సాక్షి పత్రిక చీఫ్ ఎడిటర్ ధనుంజయ రెడ్డి, సాక్షి నెల్లూరు జిల్లా బ్యూరో చీఫ్ చిలకా మస్తాన్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. నకిలీ మద్యానికి నలుగురు బలి అంటూ సాక్షి పత్రికలో 8.10.2025న ప్రచురించిన వార్తకు సంబంధించిన ఆధారాలు తమకు 12.10.2025న కలిగిరి పోలీస్ స్టేషన్‌కి వచ్చి సమర్పించాలని సాక్షి యాజమాన్యానికి నోటీసుల్లో స్పష్టం చేశారు పోలీసులు. ఆధారాలు చూపించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సాక్షికి నోటీసులు జారీ చేశారు పోలీసులు. ఈ నేపథ్యంలో నోటీసులు తీసుకోవడానికి ముందుకు రాలేదు సాక్షి యాజమాన్యం. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి నోటీసులు తీసుకోకుండా పరార్ అయ్యినట్లు తెలుస్తోంది. రాసిన తప్పుడు వార్తలకు సంబంధించి వివరణ ఇవ్వకపోతే ఎక్కడున్నా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ పోలీసులు హెచ్చరించారు.

## ఏపీ పోలీసుల యాక్షన్.. దిగొచ్చిన పేర్ని నాని


**మచిలీపట్నం, (రాజధాని వార్తలు):** మచిలీపట్నం పోలీసులు యాక్షన్ చేపట్టడంతో మాజీ మంత్రి పేర్ని నాని దిగొచ్చారు. ఈ క్రమంలో పేర్ని నానితో సహా మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కి క్యూ కట్టారు వైసీపీ నేతలు. ఇటీవల మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వద్ద అనుమతులు లేకుండా ధర్నా చేశారు వైసీపీ నేతలు. ఈ క్రమంలో పోలీసుల అనుమతి లేకుండా ఆందోళన చేయడంతో 400 మంది వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. సుమారు 100 మందికి 41ఏ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం ఇవ్వకుండా మొన్నటి వరకు పోలీసులతో దోబూచులాడారు ఫ్యాన్ పార్టీ నేతలు. రెండు రోజుల క్రితం వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న అరెస్ట్‌తో వైసీపీ నేతలు అలర్ట్ అయ్యారు. పేర్ని నానితో సహా పోలీస్ స్టేషన్‌కి వచ్చి నోటీసులకు రిప్లై ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల నుంచి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు ఎస్ఐ ప్రభాకరరావు.



# కామాక్షమ్మ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడండి

**- జొన్నవాడ ఆలయ పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు - సామాన్య భక్తులకు సౌకర్యాల కల్పనపై దృష్టి సారించండి - కామాక్షితాయి ఆలయ పవిత్రత కాపాడండి - కామాక్షమ్మ ఆశీస్సులతోనే ఎమ్మెల్యేగా గెలుపొందాను - జొన్నవాడ ఆలయ కమిటి ప్రమాణ స్వీకారం సందర్భంగా వేమిరెడ్డి దంపతులు**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శ్రీ కామాక్షితాయి అమ్మవారి ఆలయ కమిటి ప్రమాణ స్వీకారం సందర్భంగా జొన్నవాడ గ్రామానికి విచ్చేసిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ఆలయ పాలక వర్గ మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. వేమిరెడ్డి దంపతులను పుష్ప గుచ్చాలు మరియు శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మేళ తాళాలతో అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లారు. కామాక్షితాయి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు వేమిరెడ్డి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల సమక్షంలో కామాక్షితాయి అమ్మవారి ఆలయ ఛైర్మన్‌గా తిరుమూరు అశోక్ రెడ్డితో పాటు మరో 12 మంది పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు వసతులు, సౌకర్యాలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కామాక్షి అమ్మ వారి ఆలయ కమిటి పాలక మండలి సభ్యలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆలయ సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని కోరారు. ఆలయ పాలక మండలి విధులకు సంబంధించి ఆమె వివరిస్తూ తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యురాలిగా తన అనుభవాలను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జొన్నవాడ ఆలయ పాలకవర్గానికి తెలిపారు. ఆలయ పవిత్రత కాపాడే విషయంలో దేవస్థాన కమిటి ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. కమిటీ సభ్యులు నిస్వార్ధంగా సేవా భావంతో ఆలయ అభివృద్ధికి పాటు పడాలని ఆమె ఆదేశించారు. అమ్మవారి ఆలయ ఆస్థుల రక్షణతో పాటు గతంలో ఆక్రమణలకు గురైన ఆస్థులను స్వాధీనం చేసుకునే దిశగా ఆలయ కమిటి కృషి చేయాలని కోరారు. కామాక్షమ్మ అమ్మవారి ఆశీసులతోనే తాను ఎమ్మెల్యేగా విజయం సాధించానని అమ్మవారి అనుగ్రహంతో ఆలయ పాలక మండలి సభ్యులుగా అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతమన్నారు. అర్చకులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ వివాదాలకు తావివ్వకుండా నిస్వార్ధంగా పని చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆలయ కమిటి సభ్యులకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల సహాయ సహకారాలతో టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా జొన్నవాడ శ్రీ కామాక్షితాయి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ పెంచలయ్య, బుచ్చి, కోవూరు, విడవలూరు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరు పేట మండలాల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ , గుత్తా శ్రీనివాసులు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏటూరి శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, సర్పంచులు యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జీలతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయ గణపతి ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన వేమిరెడ్డి దంపతులు

**- దేవాలయాల నిర్మాణంతో సమాజంలో ధార్మిక చింతన పెరుగుతుంది - గణనాథుడి అనుగ్రహంతో, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి - వేమిరెడ్డి దంపతులకు వేదపండితుల ఆశీర్వచనాలు**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరం జేమ్స్ గార్డన్‌లో సుధా మాధవ్ మిత్రమండలి ఆధ్వర్యంలో తలపెట్టిన విజయ గణపతి ఆలయ నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. వేద పండితుల పవిత్ర మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించిన శంఖుస్థాపన కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు ఆలయ పునాదికి తొలి ఇటుక వేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణంతో సమాజంలో ధార్మిక చింతన పెరుగుతుందని పేర్కొన్నారు. గణనాథుడి అనుగ్రహంతో, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, డాక్టర్ పోకల రవి మరియు జనసేన నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్ అక్రమార్కులపై పీడీ యాక్ట్ నమోదు చెయ్యాలి : నుడా ఛైర్మన్ కోటంరెడ్డి డిమాండ్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పేదల బియ్యాన్ని బొక్కేస్తున్న పంది కొక్కులపై పీడీ యాక్ట్ నమోదు చెయ్యాలని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. వారికి సహకరిస్తున్న సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదల బియ్యాన్ని అడ్డంగా దోచుకుంటున్న పంది కొక్కులపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇటీవల సుభాని నగర్‌లో పట్టుపడ్డ లారీలలో రేషన్ బియ్యం ఉంటే.. కేవలం రెండు లారీల్లోనే రేషన్ బియ్యం ఉన్నాయి అంటూ మిగిలిన లారీలు వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేష్ రెడ్డి పై మాత్రమే కేసు పెట్టారని.. అతనొక దళారీ మాత్రమేనని.. సూత్రధారిపై వెంటనే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నెల్లూరు రూరల్ కోవూరు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేలు వ్యతిరేకిస్తున్నప్పటికీ రేషన్ మాఫియా అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతోందన్నారు. సివిల్ సప్లై అధికారులు జాయింట్ కలెక్టర్‌ను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని.. ఆరోపించారు. పిడిఎస్ రైసును నెల్లూరులో రీసైక్లింగ్ చేసి చెన్నైకి తరలిస్తున్నారని అన్నారు. రేషన్ మాఫియా వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి చెడ్డ పేరు వచ్చేలా ఎవరు వ్యవహరించిన ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. సివిల్ సప్లై మంత్రిగా ఉన్న నాదెండ్ల మనోహర్‌తో లోతుగా దర్యాప్తు చేయించాలని..జిల్లాలోని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబులు ఇద్దరూ అవినీతిని ప్రోత్సహించారని...కొందరు అధికారుల అవినీతి వల్లే పిడిఎస్ రైస్ అక్రమార్కులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న తాను ఎప్పుడు ప్రజాపక్షమేనని కోటంరెడ్డి అన్నారు. నెల్లూరు ప్రకాశం చిత్తూరు జిల్లాలోని పిడిఎస్ రైసు డాన్ స్మగ్లింగ్ చేస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు ఎందుకు వెనకడుగు చేస్తున్నారో చెప్పాలన్నారు.. పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేస్తున్న పందికొక్కుపై అధికారులు చర్యలు తీసుకోకపోతే అక్రమ రవాణాలో తానే స్వయంగా అడ్డుకుంటారని కోటంరెడ్డి హెచ్చరించారు.

## నెల్లూరు సంతపేట మార్కెట్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ

**- చిరు వ్యాపారులకు తాను ఎప్పుడు అండగా ఉంటామంటూ భరోసా**
**- మార్కెట్లో తన సొంత నిధులతో చేపడుతున్న ఆధునీకరణ పనులు మంత్రి పరిశీలన**
**- సంతపేట పాత దుస్తుల మార్కెట్లో అన్ని వసతులు కల్పిస్తామంటూ భరోసా**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** చిరు వ్యాపారులను అన్ని విధాల ఆదుకునేందుకు తాను ఎప్పుడు ముందుంటానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ భరోసా ఇచ్చారు. నెల్లూరు సంతపేటలో ఇటీవల అగ్నికి ఆహుతి అయిన పాత దుస్తుల మార్కెట్ ను టిడిపి శ్రేణులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. వ్యాపారస్తులతో మాట్లాడారు. ఏ కష్టం వచ్చినా తాను ఎప్పుడూ అండగా ఉంటాం అంటూ వారికి భరోసా ఇచ్చారు. అనంతరం మార్కెట్ సముదాయంలో అగ్నికి ఆహుతి అయిన దుకాణాలను తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తున్న తీరును పరిశీలించారు. టిడిపి శ్రేణులకు, వ్యాపారులకు పలు సూచనలు చేశారు. సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న తమను అన్ని విధాల ఆదుకుంటున్న మంత్రి నారాయణకు వ్యాపారస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ సంతపేట మార్కెట్ సముదాయాన్ని 2014 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించడం జరిగిందన్నారు. దాంతో ఎంతో మంది చిరు వ్యాపారులకు జీవనోపాధి కలిగిందని తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు ఇటీవల షాపులు అగ్నికి ఆహుతి కావడం బాధాకరమన్నారు. విషయం తనకు తెలిసిన వెంటనే అధికారులను, టిడిపి శ్రేణులను అలెర్ట్ చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులు అన్నిటిని మరమ్మత్తులు చేయాలని ఆదేశించామన్నారు. శనివారానికి 90 శాతం పనులు పూర్తయ్యాయని, సోమవారం నుండి షాపులు పునః ప్రారంభమవుతాయని మంత్రి భరోసా ఇచ్చారు. చిరు వ్యాపారస్తుల కోరిక మేరకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా తన వంతు బాధ్యతగా చిరు వ్యాపారులకు తన సొంత నిధుల నుండి కొంతమేర నగదు అందజేసినట్లు మంత్రి నారాయణ తెలియజేశారు.

## సీఎం చంద్రబాబు ఆశీస్సులు మనందరిపై ఉండాలి

**- నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ అద్భుతంగా ఉంది - స్మార్ట్ స్ట్రీట్ ద్వారా మహిళలకు మేలు జరుగుతుంది**
**- స్మార్ట్ స్ట్రీట్ కోసం మంత్రి నారాయణ ఎంతో శ్రమించారు - ఈ సందర్భంగా సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు**











**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఎక్కడా లేని విధంగా నెల్లూరు నగరంలో స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటు సంతోషంగా ఉందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఉండవల్లిలోని సీఎం కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్ గా నిర్వహించిన స్మార్ట్ స్ట్రీట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి పాల్గొన్నారు. సీఎం తో కలిసి వర్చువల్ మీటింగ్ లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్ స్ట్రీట్ అద్భుతంగా ఉందని, దీని ద్వారా ఎంతో మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. మహిళలు ఈ షాపుల ద్వారా యజమానులుగా మారారని సంతోషం వ్యక్తం చేశారు.

స్మార్ట్ స్ట్రీట్ నా నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఉండటం ఆనందాన్ని ఇస్తోందని చెప్పారు. ఇంత గొప్ప ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు నాయుడు గారికి స్మార్ట్ స్ట్రీట్ కల సాకారం కోసం శ్రమించిన మంత్రి నారాయణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులు జిల్లాపై ఎప్పుడూ ఉండాలని, మనందరి ఆశీస్సులతో ఆయన సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.


# రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ వ్యూహాత్మక ఆలోచనలు భావితరాలకు బంగారు బాటలు

**- ప్రశంసించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు - నెల్లూరు అభివృద్ధి మంత్రి నారాయణతోనే సాధ్యం - నెల్లూరు మైపాడు గేట్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు - ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి నారాయణను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు - నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మంత్రి నారాయణ పనితీరుకు ప్రశంసల జల్లు - మంత్రి నారాయణతో పాటు జిల్లా అధికారులను అభినందించిన సీఎం చంద్రబాబు - వర్చువల్ విధానంలో లబ్దిదారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి - జై చంద్రబాబు జై జై నారాయణ అంటూ మార్మోగిన నినాదాలు - మహిళా వ్యాపారులతో కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**












**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు అభివృద్ధి, ప్రదాత, విద్యాదాత, నిరుపేదల ఆరోగ్య సూత్రధారి, విజనరీ నేత, వ్యూహాత్మక ఆలోచనలకు రూపకల్పన చేసే రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పనితీరు అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. రాష్ట్ర మొత్తం మీద మెప్మా, డ్వాక్రా గ్రూపులో నుంచి సుమారు లక్ష మందిని యువ పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, ఇందులో భాగంగా రాష్ట్రంలోనే మొదటిసారిగా నెల్లూరులో నిరుపేదలైన మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపిన మంత్రి నారాయణ ఆలోచనలు చిరస్మరణీయమని సీఎం కొనియాడారు. శనివారం నెల్లూరులోని మైపాడు రోడ్డు వద్ద ఏడు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన 30 కంటైనర్లలో 120 షాపులను ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. దీంతో నెల్లూరు మైపాడు గేట్ లోని స్మార్ట్ స్ట్రీట్ బజార్‌లో పండగ వాతావరణం నెలకొంది. ఆ ప్రాంతమంతా జై చంద్రబాబు జై జై నారాయణ అంటూ నినాదాలు మారుమోగాయి. నిరుపేదలైన తమ జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణకు మహిళా వ్యాపారులు చేతులెత్తి నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూర్ నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతున్నదని అందులో భాగంగా తొలి అడుగు నెల్లూరులో పడిందని ఆయన అన్నారు. 120 మంది చిరు వ్యాపారులను ఎంటర్ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దంగా చర్యలు తీసుకున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణను, నెల్లూరు జిల్లా అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వినూత్నంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. చాలా మంది వీధి వ్యాపారస్తులకు వారికి సొంత షాప్ యజమానులుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. నగరపాలక సంస్థ ఒక మంచి మినూతనమైన చర్యలు చేపట్టిందని కొనియాడారు. నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ బజారు ఏర్పాటు వల్ల మంచి లుక్కు వచ్చిందని ఎక్కడో కార్పొరేట్ సిటీలోలాగా కనపడుతున్నదని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. పర్యావరణ నియమ నిబంధనలను పాటిస్తూ చర్యలు చేపట్టడం జరిగిందని ఇక్కడ అన్ని వసతులతో పాటు సోలార్ సిస్టం, ఫ్రీ వైఫై, టాయిలెట్లు వంటివి ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యంగా ఆహారం, జ్యూస్, వస్త్రాలు, ఫ్యాన్సీ, వెజిటబుల్ జరిగిందన్నారు. మొత్తంగా ఫుడ్ కోర్టు 31, జ్యూస్ కోట్లు 25, వస్త్రాల షాపులు 19, ఫ్యాన్సీ షాపులు ఏడు, కిరాణా షాపులు 16 ఇతరములు 22 ఉన్నాయన్నారు. అన్ని వసతులతో అన్ని రకాల వస్తువులు దొరికే విధంగా షాపులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పారదర్శకతతో షాపులు ఏర్పాటు చేసి వారికి చెన్నై వంటి మహానగరాలలో శిక్షణ ఇప్పించడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తారీఖున పేదల సేవలో ఉంటుందని అందులో భాగంగా 33 వేల కోట్లను వెచ్చించి సామా జిక పింఛన్లను 4000, 6000, 10000, 15000 చెల్లిస్తున్నా మన్నారు. తల్లికి వందనం కింద ఇంటిలో చదువుకుంటున్న ప్రతి బిడ్డకి 15 వేల వంతున ఒకేసారి 10000 కోట్లను చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా స్త్రీ శక్తి పతకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా మొబిలిటీ సులభతరమైందని ఆయన అభిప్రాయపడ్డారు. దీపం- 2 పథకం కింద కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు అందిస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద సబ్సిడీలు అందజేశామని సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రోత్సహించడం ద్వారా ప్రతి ఫ్యామిలీ నుండి విదేశాలకు వెళ్లి అక్కడ ఎక్కువ తలసరి ఆదాయాన్ని పొందుతున్నారన్నారు. స్మార్ట్ స్ట్రీట్ షాపులు ప్రారంభించుట ద్వారా నెల్లూరులో దీపావళి పండుగ ముందుగానే వచ్చినట్లు అయిందన్నారు. ఎం ఎస్ ఎం ఈ, చిన్న వ్యాపారం మరియు పరిశ్రమల వల్ల ఆదాయం పెరుగు తుందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 8 కార్పొరేషన్లలో మరియు1 23 మున్సిపాలిటీలలో స్మార్ట్ షాపులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ మద్యం నిలువరించేందుకు మద్యం బాటిళ్లపై హెూలో గ్రాండ్లో ఏర్పాటు చేయడం జరిగిందని. అంతేకాకుండా అక్రమంగా సారా కాచే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వైద్య కళాశాలలను పీపీ విధానాల్లో ఏర్పాటు చేయుట ద్వారా మెడికల్ సీట్లు పెరిగాయని తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 120 ఉచిత సేవలను అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గూగుల్ ఐటీ సంస్థలు 90 వేల కోట్లు రూపాయలు పైన పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. 2027 సంవత్సరం నాటికి పోలవరాన్ని పూర్తి చేయడం జరుగు తుందన్నారు. నెల్లూరు జిల్లాలో సోమశిల మరియు కండలేరు జలాశయాలలో సమృద్ధిగా నీరు ఉన్నాయని గంటలకు మీరు అందించేందుకు వీలు ఉన్నది అన్నారు. అయితే రైతులు కేవలం వారిపై ఆధారపడకుండా పెట్ట పంటలు కూడా సాగు చేయాలని ఆయన కోరారు. షాపులు నిర్వహిస్తున్న వారు నీతి నిజాయితీతో వ్యాపారాలు చేయాలని కస్టమర్లకు మంచి సర్వీస్ అందించే విధంగా తద్వారా వ్యాపార అభివృద్ధి పొందాలని ఆయన కోరారు. రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మాత్యులు పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము సూచించిన విధంగా వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూర్ కార్యక్రమంలో భాగంగా మైపాడు రోడ్డులో 120 షాపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి షాపు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో ఉండంగా రెండు లక్షల రూపాయలు మెప్మా ప్లస్ మున్సిపాలిటీ మరి రెండు లక్ష రూపాయలు బ్యాంకు రుణాలు కింద ఉన్నాయన్నారు. 120 మందికి ప్రత్యక్షంగా సుమారుగా 500 మందికి పరోక్షంగా ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఎన్నిక చేయబడిన చిరు వ్యాపారస్తులకు చెన్నైలోని బర్మా బజార్లో శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. స్మార్ట్ షాపులు కాంప్లెక్స్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది కార్పొరే షన్లు 123 మున్సిపాలిటీలలో ఇలాంటి షాపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఏడు కోట్ల రూపాయల వ్యయంతో 30 కంటైనర్లలో 120 షాపులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధికి ఈ షాపులు ఎంతగానో ఉప యోగపడతాయని అభిప్రాయపడ్డారు. షాపులు ఏర్పాటులో రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మున్సిపల్ శాఖ కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం మెప్మా డైరెక్టర్ తేజ్ భరత్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, ఆర్టీసీ జోనల్ మేనేజర్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారు-1: - నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో మున్సిపల్ కమిషనర్ నందన్ ద్వారా లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా 116వ షాపులో వన్ గ్రామ్ గోల్డ్ షాప్ నిర్వహిస్తున్న నాగలక్ష్మితో సీఎం చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాపార అనుభవం ఉందా గతంలో ఏమి చేసేవారు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దానికి లబ్ధిదారు సమాధానం ఇస్తూ గతంలో ఇంటి వద్దనే రీ సెల్లింగ్ బిజినెస్ చేసేవాళ్లమని ఇప్పుడు సొంతగా షాపు పెట్టడం ద్వారా సేల్స్ పెరగడంతో పాటు పబ్లిసిటీ కూడా పెరిగిందని తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

లబ్ధిదారు-2: - శ్రీ వెంకటేశ్వర చెరుకు రసం షాపు ఓనరు మాధవితో సీఎం మాట్లాడుతూ వివరాలు అడిగారు. దీనిపై ఆమె స్పందిస్తూ గతంలో హౌస్ వైఫ్‌గా ఉండే వాళ్లమని, శిక్షణ అనంతరం వ్యాపారముకు వచ్చామన్నారు. ముడి చక్కెర ఎలా తెచ్చుకుంటారు అని ముఖ్యమంత్రి అడగగా దానికి ఆమె సమాధానం ఇస్తూ ఆటోలు తీసుకొచ్చి షాప్ దగ్గర వదులుతారని భర్త మరియు మరిది ద్వారా వ్యాపార సేవలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ మంచి సేల్స్ రాబట్టే విధంగా కస్టమర్లకు సేవలు అందించాలన్నారు.

లబ్ధిదారు-3:- సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో లబ్ధిదారు నందినితో మాట్లాడారు. గతంలో తన భర్త కోరగాలి మార్కెట్లో కూరగాయలు అమ్మేవారిని ఇప్పుడు సొంత షాపు పెట్టడం ద్వారా రాత్రి పదింటి వరకు తాజా కూరగాయలు నిర్వహిస్తున్నామన్నారు. కూరగాయలు చెడిపోకుండా నిలువ ఉండే విధంగా నూతన సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని ముఖ్యమంత్రికి ఆమె తెలిపారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులతో కేకులను కట్ చేసి లబ్ధిదారుల సంతోషంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పొంగూరు నారాయణ, అధికారులు తదితరులు పాలుపంచుకున్నారు. మైపాడు గేట్‌లోని స్మార్ట్ స్టేట్ బజార్‌లో సందడి వాతావరణం నెలకొంది. ఎటు చూసినా జై నారాయణ జై జై నారాయణ అంటూ నినాదాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, మెప్మా ఎండీ తేజ్ భరత్, కమీషనర్ నందన్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధా, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనేతలు, అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ సీట్స్ సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** 2024 - 25 విద్యా సంవత్సరానికిగాను ఎన్టిఏ నిర్వహించిన నీట్ జాతీయస్థాయి పోటీ పరీక్షలలో జాతీయస్థాయిలో ఉత్తమమైన ర్యాంకులు సాధించి రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక మెడికల్ కాలేజీలలో సీట్స్ సాధించిన విద్యార్థులకు ఈరోజు ఎస్ఆర్ కాలేజ్ గంగస్తాన్ క్యాంపస్ లో ఘన సన్మానం చేయడం జరిగింది. 2023 - 25 విద్యా సంవత్సరంలో SR కాలేజ్ నిజామాబాదులో రెగ్యులర్ ఇంటర్‌తో పాటు నీట్ కోచింగ్ తీసుకున్న 11 మంది విద్యార్థులకు MBBS సీట్స్, ఇందులో ఎనిమిది మంది విద్యార్థులకు గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో, ముగ్గురు విద్యార్థులకు ప్రైవేట్ మెడికల్ కాలేజీ కేటగిరి A లో సీట్స్ రావడం జరిగింది. మరో ఇద్దరు విద్యార్థులకు BDS కాలేజీలలో సీట్స్ రావడం జరిగింది. ఇట్టి విద్యార్థిని విద్యార్థులను DGM గోవర్ధన్ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్, అకాడమిక్ డీన్ రాంబాబు, మరియు క్యాంపస్ ప్రిన్సిపాల్ హనుమంతరావు, ఇతర బ్రాంచెస్ ప్రిన్సిపల్స్ ఆగేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి, మురళి, మరియు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి DGM గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ SR కాలేజీలలో జాతీయస్థాయి పోటీ పరీక్షలు అయిన NEET లో మంచి కోచింగ్ సీనియర్ మోస్ట్ ఫ్యాకల్టీ వారాంతపు పరీక్షలు డైలీ స్టడీ అవర్స్‌లో డౌట్స్ క్లారిఫికేషన్ మరియు అప్డేటెడ్ మెటీరియల్స్‌తో పాటు మంచి షెడ్యూల్స్ ఇవ్వడం వల్ల మంచి ర్యాంకులు సాధించడం జరిగింది అన్నారు. ఇక గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా నీట్ ర్యాంక్ సాధించడం అనేది SR కాలేజ్ నిజామాబాద్‌తో చాలా తేలిక అని అన్నారు, జోనల్ ఇన్చార్జ్ శ్రీకాంత్ సార్ మాట్లాడుతూ NEET లో ఇంత మంచి ర్యాంకులు రావడానికి కారణం బాటని, జువాలజీ సబ్జెక్ట్స్‌తో పాటు ఫిజిక్స్, కెమిస్ట్రీ పై, ప్రత్యేకమైన శ్రద్ధతో ఎక్స్ట్రా క్లాసెస్ కండక్ట్ చేయడమే కారణం అన్నారు. డీన్ రాంబాబు సార్ మాట్లాడుతూ ఓవరాల్గా SR అకాడమీకి 176 మెడికల్ సీట్స్ రావడం జరిగింది అన్నారు. నెక్స్ట్ మూడవ ఫేసులో కూడా నిజాంబాద్‌కు మరో ముగ్గురు విద్యార్థులకు మెడికల్ సీట్స్ వచ్చే అవకాశం ఉందన్నారు, కొద్ది మార్కుల తేడాతో నీట్ లో సీట్ కోల్పోయిన విద్యార్థులు అధైర్య పడకుండా SR కాలేజ్ నిజాంబాద్ లాంగ్ టర్మ్ NEET క్లాస్ రూమ్ ప్రోగ్రాంలో జాయిన్ అయ్యి తమ MBBS కల సాకారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను SR విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ శ్రీ మధుకర్ రెడ్డి సంతోష్ రెడ్డి అభినందించారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించండి

**- యువత సన్మార్గంలో పయనించేందుకు క్రీడలు దోహదపడుతాయి - "విపిఆర్ ట్రస్ట్" ఆధ్వర్యంలో మన కోవూరు నియోజకవర్గంలో యువతకు వాలీబాల్, క్రికెట్ కిట్లు యిచ్చి క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాన్ని చేపట్టాం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఇందుకూరు పేట మండలం గంగపట్నం గ్రామంలో పెనుబల్లి రామకృష్ణయ్య రమణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు బహుమతి ప్రధానోత్సవం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన గంగపట్నం జట్టు మొదటి బహుమతి గెలుచుకోగా 2 వ బహుమతి పల్లిపాడు 3,4 స్థానాలను యర్రంకిదిబ్బ, కుదిటిపాళెం జట్లు దక్కించుకున్నాయి. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన పెనుబల్లి రామకృష్ణయ్య రమణమ్మ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ పెనుబల్లి కృష్ణ చైతన్య గారిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కొనియాడారు. టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఛాంపియన్‌గా నిలిచిన గంగపట్నం జట్టు సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి యువత సన్మార్గంలో పయనించేందుకు క్రీడలు దోహదపడుతాయన్నారు క్రీడలు యువతలో దాగి ఉన్న శక్తిని మేల్కొలిపి వారిని గొప్ప లక్ష్యాలు దిశగా నడిపిస్తాయన్నారు. క్రీడలతో ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు సహనం, పట్టుదల, సమిష్టి కృషి లాంటి నాయకత్వం లక్షణాలు మెరుగవుతాయని తెలిపారు. "విపిఆర్ ట్రస్ట్" ఆధ్వర్యంలో మన కోవూరు నియోజకవర్గంలో యువతకు వాలీబాల్, క్రికెట్ కిట్లు యిచ్చి క్రీడాకారులనుప్రోత్సహిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. క్రీడల్లో కావచ్చు జీవితంలో కావచ్చు మీరు ఎంత కష్టపడితే, అంత గొప్ప ఫలితాలు పొందుతారని క్రీడాకారులను ఉత్తేజపరిచారు. క్రీడలతో పాటు చదువుకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని మైదానంలో చూపించే ఉత్సాహాన్ని, ఏకాగ్రతను మీ చదువులో కూడా చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇందుకూరుపేట మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, సర్పంచులు యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జ్‌లతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కూలుతున్న ప్రపంచాల నైరాశ్యం

ప్రపంచం ఇక అంతాన్ని సమీపించింది. కాని ఆ అంతం ఒక అగ్ని వర్షం గానో, జల ప్రళయం గానో ఒక్క పెట్టున వచ్చిపడేది కాదు. ఒక నైతిక పతనంగా, భౌతిక క్షయంగా, అతిమెల్లగా దాపురిస్తుంది. %-% ఇదీ లాస్లో క్రస్నహొర్కాయ్ నవలల్లోని వాతావరణం. అతని తొలి రెండు ప్రసిద్ధ నవలల్లోనూ ప్రపంచం ఇక రేపో మాపో అంతం కాబోతుందన్న గుబులు ఉంటుంది. ఆ అంతానికి కారణం ఏమిటన్నది స్పష్టంగా వ్యక్తం కాదు. కానీ నవలల్లోని పాత్రలన్నీ ఆ సమీపిస్తున్న అంతాన్ని నిశ్శబ్దంగా ఒప్పుకున్నట్లే ప్రవర్తిస్తాయి. చుట్టూ క్రమంగా శిథిలమై కూలుతున్న ప్రపంచాల మధ్య తమని కాపాడే ఆశ కోసం ఎదురు చూస్తుంటాయి. ఆ ఆశ ఎప్పటికీ రాదు. ఒక్కోసారి ఎవరో రాబోయే మనిషి తమని కాపాడతాడన్న ఎదురుచూపు ఉంటుంది. కానీ ఆ వచ్చిన మనిషి తన కోసం ఎదురుచూస్తున్న వాళ్లని మోసం చేసి వెళ్లిపోతాడు. లాస్లో క్రస్నహొర్కాయ్‌కు ఇలాంటి ఇతివృత్తాలను సరఫరా చేసింది అతని స్వదేశమైన హంగరీలో ఆనాటి రాజకీయ వాతావరణమే అనుకో వచ్చు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత హంగరీ సోవియట్ రష్యా అధీనం లోని ఒక దేశంగా మారింది. స్టాలిన్ అదుపాజ్ఞల కింద హంగరీలో కూడా కమ్యూనిస్ట్ పాలన మొదలైంది. స్టాలిన్ చనిపోయాకా 1956లో హంగరీలో రష్యన్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమం మొదలైనప్పటికీ, రష్యా దాన్ని యుద్ధటాంకులతో హింసాత్మకంగా అణచివేసింది. ఆ తర్వాత ఇక 1989 దాకా హంగరీలో కమ్యూనిస్టు పాలనే కొనసాగింది. ఈ కాలమంతా ప్రజల సామాజిక జీవితం భయం, అణచివేతల మధ్య గడిచింది. 1960ల నుంచి క్రమంగా హంగరీపై రష్యా అదుపు తగ్గించుకుంటూ వచ్చినా, ప్రజలకు స్వేచ్ఛ మాత్రం పరిమితమే. లాస్లో క్రస్నహొర్కాయ్ బాల్యం, యవ్వనం అంతా ఈ వాతావరణం లోనే గడిచింది. 1989లో తన 35 ఏళ్ల వయస్సులో కమ్యూనిస్టు పాలన ముగిసిన సందర్భాన్ని తలచుకుంటూ, "ఆ రాజకీయ స్వేచ్ఛ నమ్మశక్యం కాని విషయంలా అనిపించింది," అంటాడు లాస్లో??? "అప్పటి దాకా అదో కాలం కదలని సమాజం. పరిస్థితులు ఎప్పటికైనా మారతాయన్న ఆశలేకుండా చేశారు పాలకులు. ఎప్పుడూ అదే బూడిదరంగు ఆకాశం, కళాకాంతుల్లేని చెట్లు, పార్కులు, వీధులు, భవనాలు, నగరాలు. చవక బార్లు, పేదరికం, మాటపై నిషేధం. మార్క్సిజంపై నమ్మకం కోల్పోయిన తొలి తరం మాది," అంటాడు. లాస్లో క్రస్నహొర్కాయ్ 1954లో జ్యూలా పట్టణంలో పుట్టాడు. అతని అసలు ఇంటి పేరు 'కొరిన్'. కానీ అంతకుముందు హిట్లర్ చెలరేగిన కాలంలో తమని యూదులుగా పట్టించి వేసే ప్రమాదం ఉన్న ఆ ఇంటి పేరును లాస్లో తాతయ్య 'క్రస్నహొర్కాయ్'గా మార్చాడు. (అది హంగరీలో ఒక పాత కోట పేరు.) తనకు యూదు మూలాలు ఉన్నాయన్న సంగతి లాస్లోకి కూడా పదకొండేళ్ల వయసు వచ్చే దాకా తెలియదు. పంతొమ్మిదేళ్ళ వయసులో నిర్బంధ మిలటరీ పని నుంచి తప్పించుకోవాలని కొంతా, దాస్తవిస్కీ లాంటి పంతొమ్మిదో శతాబ్దం రష్యన్ రచయితల ప్రభావంతో కొంతా లాస్లో క్రస్నహొర్కాయ్ ఇల్లు వదలి పేద ప్రజల మధ్యకు వెళ్ళి చిన్నా చితకా ఉద్యోగాలు చేయటం మొదలుపెట్టాడు. గనుల్లో కూలీ పని నుంచి డైరీ ఫార్మ్‌లో నైట్ వాచ్‌మన్ పని దాకా రకరకాల ఉద్యోగాలు చేస్తూ హంగరీ అంతా దేశదిమ్మరిలా తిరిగాడు. రాత్రిపూట డైరీ ఫార్మ్‌లో వందలాది ఆవులకు కాపలా కాస్తూనే తన తొలి నవల 'సాటాన్‌టాంగో' రాశాడు. వర్షపు బురద నిండిన వీధులూ, కూలిపోతున్న ఇళ్లూ, ఏదీ పండని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, పాడైపోయిన మిల్లులు, పేద జనం మసిలే ఇరుకుబార్లు... ఇదీ నవలకు నేపథ్యం. (ఈ నవలను దర్శకుడు బేలా టార్ 1994లో ఏకంగా ఏడున్నర గంటల సినిమాగా తీశాడు!) లాస్లో అంత సులువుగా చదివించే రచయిత కాదు. అతని నవలల్లోని పాత్రలు కదలని కాలంలో చిక్కుకుపోయి ఉన్నట్టు గానే, వాటిని చదివే పాఠకుడు కూడా ఆ ఎడతెగని వాక్యాల వరద మధ్య చిక్కుకుపోతాడు. వేగంగా కదులుతూ కూడా ఎటూ పోని లాస్లో వాక్యాలు చాలా పొడవుగా ఉంటాయి. పేరాల విభజన లేకుండా, ఫుల్‌స్టాపులు కూడా లేకుండా పేజీలకు పేజీలు కొనసాగుతాయి. "ఫుల్‌స్టాప్ అవసరం ఉన్నది దేవుడు ఒక్కడికే. అంతా ముగిసే అంతంలో ఒక ఫుల్‌స్టాప్ వాడతాడు తప్పకుండా," అంటాడు. ఆయన ప్రసిద్ధ నవల 'సాటన్‌టాంగో'లో మొదటి వాక్యమే ఆరు పేజీల పాటు ఏ ఫుల్‌స్టాప్ లేకుండా కొనసాగుతుంది! "ఒక స్నేహితుడితో పాటూ కూర్చుని రాత్రి పూటంతా మేల్కొని మన జీవితంలో ఎంతో ముఖ్యమైన విషయాన్ని అతనికి అర్థమయ్యేలా చెబుతున్నప్పుడు, మన మాటలకి ఫుల్‌స్టాపులూ కామాలూ అవసరం లేదు. మాట్లాడేందుకు ఊపిరీ, మాటల్లో లయా మాత్రమే కావాలి. నేను ఫుల్‌స్టాపులు తక్కువ వాడాలనీ, పొడవాటి వాక్యాలు మాత్రమే రాయాలనీ ఏమీ నియమం లాగ పెట్టుకోలేదు. పాఠకుడిని చేరువ చేసుకుని అతన్ని కన్విన్స్ చేయటానికి కథ చెప్తున్నప్పుడు నాకు ఆ లయా, ఆ రాగం, అలాంటి వాక్య నిర్మాణం సహజంగా వచ్చేశాయి," అంటాడు. యవ్వనంలో తన చుట్టూ చవి చూసిన రాజకీయమైన ఉక్కపోత లాస్లో రచనల ఇతివృత్తాలను, శైలిని నిర్దేశించింది. అయితే అతను తన రచనలను నిరంకుశ రాజకీయ వ్యవస్థలపై ఎక్కుపెట్టలేదు. అలాంటి వ్యవస్థల కింద సమాజం క్రమ క్రమంగా క్షీణించే తీరుపై ఎక్కువ దృష్టిపెట్టాడు. ఇక అంత్య దశకు వచ్చేసిన ప్రపంచం ఏదో మహా విపత్తు వైపు క్రమంగా జారుతున్న వాతావరణం అతని నవలల నిండా పరుచుకుని ఉంటుంది. "మనం ఏ మహా ప్రళయం కోసమూ ఎదురు చూడనక్కర్లేదు.

# బాణాసంచా కేంద్రాల్లో నిబంధనలు తప్పనిసరి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజక వర్గంలో బాణాసంచా పరిశ్రమలో ప్రభుత్వ నిభందనలు పాటించాలని, పనిచేస్తున కార్మికులకు బీమా తప్పనిసరిగా చేయించాలని తహసిల్దార్‌లు చంద్రశేఖర్ రెడ్డి, వెంకట లక్ష్మిలు ఆదేశించారు. శనివారం సామర్లకోట, పెద్దాపురం పట్టణం, మండలాల్లో వేట్లపాలెం, హుస్సేన్‌పురం, జి మేడపాడు, పెద బ్రహ్మదేవం గ్రామాల్లోని బాణాసంచా తయారీ కేంద్రాలను రెవెన్యూ, ఫైర్, పోలీసు డిపార్ట్మెంట్ల అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్బంగా తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తయారీ కేంద్రల యజమానులతో మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు భీమాను తప్పనిసరిగా చెల్లించాలని అన్నారు. నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్బంగా కేంద్రల వద్ద భద్రతా ఏర్పాట్లను, అనుమతి పత్రాలను వారు పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో సామర్లకోట సిఐ ఎ కృష్ణ భగవాన్, అగ్నిమాపక సహాయ డైరెక్టర్ శ్రీహరి జగన్నాదం, ఎస్ఐ మౌనిక రెవెన్యూ, అగ్ని మాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి బ్రేకులు

### - కూటమి ప్రభుత్వ నిర్వాకం వల్లే దుస్థితి : జమ్మలమడక నాగమణి

### - వైద్యం చేయలేమని ఆస్పత్రుల ఎదుట బోర్డులు పెట్టడం దారుణం

**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో పేదల ఆరోగ్య పరిస్థితి కూటమి ప్రభుత్వ నిర్వాకం వల్ల అత్యంత దయనీయంగా మారిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో "నేడు ప్రభుత్వ వైఖరి వల్ల ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్ప డింది. నెట్‌వర్క్ ఆస్పత్రుల ఎదుట 'వైద్యం చేయలేము' అనే బోర్డులు పెట్టడం కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం" అని మండిపడ్డారు. "ఆరోగ్యశ్రీ నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకే వెళ్లి పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా, పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న వైద్యం వ్యవస్థనే కూలదోసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. "చంద్రబాబు ప్రభుత్వం దివాళాకోరుతనానికి ఇది నిదర్శనం"... నాగమణి మరోసారి గుర్తు చేస్తూ "2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్లక్ష్యం చేసి, సుమారు రూ.700 కోట్లు బకాయిలుగా పెట్టి వెళ్లింది. ఇప్పుడు అదే ధోరణిని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఇప్పటికే రూ.3,000 కోట్లకు పైగా బకాయిలు ఉండటంతో 300కి పైగా ఆస్పత్రుల్లో సేవలు నిలిచిపోయాయని వివరించారు.



**జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ విప్లవం - 25 లక్షల ఉచిత వైద్యం...**

"2024లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత, ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. రూ.5 లక్షలలోపు వార్షిక ఆదాయం ఉన్న ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. ఇది చరిత్రాత్మక నిర్ణయం" అని నాగమణి గుర్తు చేశారు. ఇంత ప్రజాహిత పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేయడం దురదృష్టకరం" అంటూ ఆమె తీవ్రంగా విమర్శించారు.

# లబ్ధిదారునికి సీఎం.ఆర్.ఎఫ్ చెక్కు అందజేసిన మంత్రి - కొండపల్లి శ్రీనివాస్

### - చెక్కుపంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చినకాద టిడిపి నాయకులు సిరివూరి నారాయణ మూర్తిరాజు



**గజపతినగరం/ దత్తిరాజేరు, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా దత్తిరాజేరు మండలం చినకాద గ్రామానికి చెందిన ధూళి అప్పన్న రూ. 30,000. సీఎం ఆర్ ఎఫ్ సహాయ నిధి నుంచి పొందారు. ఈ చెక్కును గ్రామ నాయకులు సిరివూరి నారాయణ మూర్తిరాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అందజేశారు ఈ కార్యక్రమంలో దత్తి రాజేరు మండల పార్టీ అధ్యక్షులు చంద్ర, గజపతినగరం మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు ఎల్.బంగారు నాయుడు, తుమ్మకపల్లి నాయకులు జి.గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల వ్యవస్థలో స్మార్ట్ కార్డుల ఏర్పాటు గర్వకారణం

**ఒంగోలు, (రాజధాని వార్తలు):** స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టడం ద్వారా పౌరసరఫరాల వ్యవస్థలో నూతన అధ్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రస్తుత రేషన్ కార్డుల స్థానంలో క్యూ.ఆర్. కోడుతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డుల జిల్లా స్థాయి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు శనివారం కలెక్టరేట్లో నిర్వహిం చారు. మంత్రితోపాటు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు, ఒంగోలు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ఇతర నాయకులు, ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కుటుంబ సభ్యుల వివరాలు, వారు రేషన్ సరుకులు పొందే దుకాణ డీలర్ వివరాలతో ఏటీఎం కార్డు సైజులో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టిందన్నారు. రేషన్ విధానాన్ని పటిష్టపరచి ఎం.డి.యు.వాహనాల స్థానంలో డీలర్ వ్యవస్థను పునరుద్ధరించి వృద్ధులు, వికలాంగుల ఇంటికే నేరుగా రేషన్ సరుకులను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఒంటరి మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు కూడా రేషన్ కార్డులను ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వ 16 నెలల కాలంలోనే జిల్లాలో 20వేలకు పైగా కొత్త రేషన్ కార్డును మంజూరు చేసినట్లు చెప్పారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, సరుకులు అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు చెప్పారు. నెలలో ఎప్పుడైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట



వేస్తున్నట్లు చెప్పారు. పెన్షన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం-2, స్త్రీశక్తి, ఆటో డ్రైవర్ల సేవలో వంటి కార్యక్రమాల ద్వారా ఆ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6,51,818 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలు, హాస్టళ్లలోని విద్యార్థులకు భోజనం కోసం ఫైన్ క్వాలిటీ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్నట్లు వివరించారు. రియాజ్ మాట్లాడుతూ వేలిముద్రల సమస్యలకు చెక్కు పెట్టేలా కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తెచ్చిందన్నారు. సంక్షేమం పరంగా ఇది ఒక నూతన ఒరవడి అని ఆయన వ్యాఖ్యానించారు. మేయర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో వినూత్న నిర్ణయాలు తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇదే క్రమంలో స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టడం సంతోషకరమన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు వారు అందించారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లో కార్డుల పంపిణీ ప్రక్రియను పూర్తి చేస్తామని డిఎస్ఓ పద్మశ్రీ తెలిపారు. ఒంగోలు ఆర్డీవో కళావతి, ఒంగోలు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఆర్.వెంకట్రావు, ఇతర అధికారులు, రేషన్ డీలర్లు, పలువురు లబ్ధిదారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్టోబర్ 14న గౌతమ బుద్ధుని విగ్రహావిష్కరణ..!



**డక్కిలి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా, డక్కిలి మండలం తిరుపతి జిల్లా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి (ఏ. డి. పి. ఎస్) అధ్యక్షులు గుండవోలు గోపాల్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్ నందు బౌద్ధాన్ని తీసుకుని ఐదు లక్షలు మందికి బౌద్ధాన్ని స్వీకరింపచేసి కుల నరకం నుండి విముక్తి కలిగించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆయుధంగా స్వీకరించిన మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు 1995 అంబేద్కర్ ధర్మ పోరాట సమితి స్థాపించి ఇప్పటికీ అనేక దపాలుగా సామూహిక బౌద్ధ దీక్ష కార్యక్రమాలు జరిపి, సుమారు 18 వేల మందికి బౌద్ధాన్ని స్వీకరింపజేసి సామాజిక సమానత్వాన్ని కి పునాదులు వేశారు. నాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరింప చేస్తే నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి (ఏ. డి. పి. ఎస్ )ద్వారా మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు నాయకత్వంలో బౌద్ధాన్ని స్వీకరింప చేయడం చారిత్రాత్మక ఘట్టం. అందులో భాగంగా డక్కిలి మండలం, వేంబులూరు అంబేద్కర్ నగర్‌నందు అంబేద్కర్ ధర్మ పోరాట సమితి (ఏ. డి. పి. ఎస్) ఆధ్వర్యంలో అక్టోబర్ 14న ఉదయం 11 గంటలకు "గౌతమ బుద్ధుని విగ్రహావిష్కరణ జరుగుతున్నదని తెలిపారు. మరియు ఈ ఆవిష్కరణకు ఇండోర్ బౌద్ధ విహార్ నాగపూర్ మహారాష్ట్ర నుండి గౌరవనీయులు శ్రీ బంతేజి దమ్మానంద విచ్చేయుచున్నారు ముఖ్య అతిథులుగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు (ఏ.డి. పి.ఎస్) ఇంగిలాల రామచంద్ర రావు మరియు అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎరబోతు సుబ్రహ్మణ్యం ప్రత్యేక ఆహ్వానితులుగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి కార్యవర్గ సభ్యులు చిట్టేటి రమణయ్య, నిజమాల ప్రసాద్, జంగిటి వెంకటయ్య విచ్చేయుచున్నారు. కావున డక్కిలి మండలం మరియు వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ బుద్ధిష్టులు, దళిత బహుజనులు, మేధావులు, నాయకులు, కార్యకర్తలు అందరూ విచ్చేసి గౌతమ బుద్ధుని విగ్రహా ఆవిష్కరణ సభను జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది.

### నిబంధనలు అతిక్రమించి, అక్రమంగా బాణసంచా తయారీ, విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు : జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజల శ్రేయస్సు కొరకు, బాణసంచా తయారీ కేంద్రాలు, స్టోరేజ్ గోడౌన్స్, మందు గుండు సామాగ్రి విక్రయించే దుకాణాలను మరియు పరిసర ప్రాంతాల భద్రతా పరమైన ప్రామాణికలను పాటిస్తున్నారా లేదా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా యస్.పి. జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేసి, అక్రమ నిల్వలు చేసిన ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులు, విడవలూరు పరిధిలో-1 కేసు, కందుకూరు టౌన్ స్టేషన్ పరిధిలో-1 కేసు నమోదు చేసిన నెల్లూరు పోలీసులు. జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి, ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలి. ముందస్తు జాగ్రత్త చర్యల వల్లనే ప్రమాదాలను నివారించగలం. జిల్లాలో అక్రమంగా తయారయ్యే టపాసులు, నిల్వ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా.. అతిక్రమించి విక్రయించినా చట్ట ప్రకారం శిక్షార్హులు. బాణసంచా వంటి పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదు.. బహిరంగ ప్రదేశాల్లో సంబంధిత అధికారులు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే, నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలి. బాణసంచా విక్రయ/తయారీ లైసెన్స్ కల్గిన దుకాణదారులు ప్రమాదాలు నివారణ కొరకు పాటించాల్సిన నియమ నిబంధనలు: ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలి.. బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు నివాస ప్రాంతాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా ఉండాలి. ఫైర్ అలారం సిస్టం ఏర్పాటుతో పాటు అత్యవసర పరిస్థితిలో అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించేలా ఆయా కేంద్రాల వారికి అవగాహన కలిగించాలి. మందు గుండు విక్రయ కేంద్రాలను అధికారులు అనుమతించిన ప్రదేశంలోనే ఏర్పాటు చేయాలి. 18 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వారిని మందుగుండు సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలలో పని చేయించరాదన్నారు. బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలి. ఆయా కేంద్రా లలో పనిచేసే వారికి ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలి. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, తయారీ, నిల్వల సమాచారాన్ని ఉంటే స్థానిక పోలీసులకు లేదా పోలీస్ డయల్ 112 ద్వారా పోలీసులకు తెలియచేయాలని సూచన. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# తెలుసు కదా ట్రైలర్: ఇద్దరి అమ్మాయిల మధ్యలో సిద్ధు బోల్డ్ ప్రేమకథ




సక్సెస్ ఫెయిల్యూర్స్ సంబంధం లేకుండా ప్రతీ సినిమాతో ఒక డిఫరెంట్ స్టోరీ లైన్‌ను టచ్ చేస్తున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. అలాగే క్యారెక్టర్స్ విషయంలో కూడా కొత్త వేరియషన్స్ చూపించే ప్రయత్నం చేస్తున్నాడు. 'డీజే టిల్లు' సినిమాతో యూత్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో సిద్ధు జొన్నలగడ్డ, ఇప్పుడు దర్శకురాలిగా మారిన కోన నీరజతో 'తెలుసు కదా' అనే సినిమాతో సిద్ధమవుతున్నాడు. ఈ సినిమా ప్రమోషనల్ మెటీరియల్‌తో, ముఖ్యంగా ఎస్.థమన్ పాటలతో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. తాజాగా విడుదలైన ట్రైలర్, ఈ సినిమాపై ఆసక్తిని పెంచింది. సిద్ధు రొమాంటిక్ రిలేషన్‌షిప్స్, దాని వల్ల వచ్చే ఎమోషనల్ మూమెంట్స్ చుట్టూ అల్లిన ఈ కథ డిఫరెంట్‌గా ఉన్నట్లు అర్థమవుతుంది. 'తెలుసు కదా' ట్రైలర్ చూస్తే, సిద్ధు పాత్ర కొత్తగా ఇంటెన్స్‌గా కనిపిస్తోంది. ట్రైలర్ మొదటి నుంచీ సిద్ధు, తన రొమాంటిక్ రిలేషన్‌షిప్స్ గురించిన ఉద్దేశాలను చెబుతూ పోతాడు. రాశీ ఖన్నా శ్రీనిధి శెట్టి ఇద్దరు హీరోయిన్స్‌తో సమాంతరంగా డేటింగ్ చేయడం, వారితో రిలేషన్‌షిప్స్ కొనసాగించడం చూపించారు. ఈ వ్యవహారం వల్ల అతనికి, అతని కుటుంబానికి కలిగే పరిస్థితులను చాలా బాగా క్యాప్చర్ చేశారని తెలుస్తోంది.?దర్శకురాలు నీరజ కోన ఈ సినిమాలోని ప్రతి సన్నివేశాన్ని చాలా ఎస్తెటిక్‌గా చిత్రీకరించారు. విజువల్స్, స్టైలిష్ ఫ్రేమ్స్ సినిమాకు ఒక కొత్త ఆకర్షణను తీసుకొచ్చాయి. సిద్ధు తన చార్మ్‌తో ఈ భిన్నమైన పాత్రను చాలా ఈజీగా హ్యాండిల్ చేశాడు. అతని ఎమోషనల్ పర్ఫార్మెన్స్ ఈ ట్రైలర్‌కు ఒక హైలైట్‌గా నిలిచాయి. ట్రైలర్‌లో అయితే స్టోరీ లైన్ ఏంటనేది పూర్తిగా రివీల్ చేయలేదు.

ఎమోషన్స్ ఎప్పుడూ మన కంట్రోల్‌లోనే ఉండాలి, ప్రేమించిన వాళ్లకు అస్సలు ఇవ్వకూడదు అనుకునే మనస్తత్వంతో సిద్ధు ఉంటాడు. అలాంటి అబ్బాయి ఇద్దరమ్మాయిలతో డేటింగ్‌లోకి వెళ్లే క్రమంలో అతని ఎమోషన్స్ ఏ విధంగా మారతాయి అనే క్యూరియసిటిని క్రియేట్ చేశారు. ఇక వైవా హర్ష కాంబినేషన్ రెగ్యులర్ కామెడి టోన్‌లో కాకుండా కథలో హీరో భావాలను హైలెట్ చేసేలా ఉంది. ఇక హీరోయిన్స్ హీరో తో కలిసి ఎలా జర్నీ చేస్తారు? ఇంతకీ వీరి మధ్య ఏం జరిగింది? అనేది సినిమా చూస్తేనే తెలియాలి. చూస్తుంటే రెగ్యులర్ లవ్ స్టోరీ అయితే అనిపించడం లేదు. మరోవైపు, ఈ సినిమాకు థమన్ అందించిన బీజీఎం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ వాల్యూస్ సినిమా క్వాలిటీని పెంచాయి. ఇక దీపావళి వీకెండ్‌లో గ్రాండ్‌గా రిలీజ్ అవుతున్న సినిమాల్లో తెలుసు కదా.. ఇంపాక్ట్ క్రియేగ్ చేసేలా కనిపిస్తోంది. ట్రైలర్‌లో ఉన్న ప్రత్యేకత సినిమాల్లో ఉంటే కచ్చితంగా యూత్ ఆడియెన్స్‌ను భారీగా థియేటర్స్‌కు లాగే ఛాన్స్ ఉంది.

# రవితేజ బయోపిక్.. అతను ఎందుకు ఆగిపోయాడంటే?



ప్రముఖులపై బయోపిక్‌లు చేయడం కొన్నేళ్లుగా సినిమా రంగంలో ట్రెండ్‌గా మారింది. ఇలా మాహానటి సావిత్రి జీవిత కథను తెరకెక్కించి సూపర్ సక్సెస్ అయ్యారు దర్శకుడు నాగ్ అశ్విన్. ఆ తర్వాత తెలుగులో పలువురు ప్రముఖుల బయోపిక్‌లు వచ్చాయి కానీ, అవి అంతగా విజయం సాధించలేదు. అయితే మళ్లీ ఈ బయోపిక్‌ల టాపిక్ తెరపైకి రావడానికి కారణం యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా తెలుసు కదా ప్రమోషన్స్ లో భాగంగా రీసెంట్‌గా మాస్ మహారాజ రవితేజ తో ఇంటర్వ్యూ చేశారు. ఈ ఇంటర్వ్యూలో సిద్ధు.. తనకు రవితేజ అంటే ఇష్టం అని చెప్పాడు. అలాగే ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా అసిస్టెంట్ డైరెక్టర్, చిన్న చిన్న పాత్రల నుంచి హీరోగా ఎదిగారు రవితేజ. అలా ఆయన ఇండస్ట్రీలోకి వచ్చి హీరోగా ఎదిగిన తీరును బయోపిక్‌గా తీసి తెరకెక్కించాలని ఒకప్పుడు సిద్ధు భావించారట.

ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఇంటర్వ్యూలో చెప్పారు. తన సినిమా కృష్ణ అండ్ హీజ్ లీల సినిమా తర్వాత రవితేజ బయోపిక్ చేయాలని గట్టిగా ప్లాన్ చేశారట. కొన్ని రోజులు దీనిపై పని చేశారట. కానీ, ఆ తర్వాత కొన్ని కార ణాల వల్ల ప్లాన్ విరమించుకున్నానని సిద్ధు చెప్పారు. అయితే ఇది విన్న రవితేజ కూడా బయోపిక్‌లపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. బయోపిక్స్ సినిమాల్లో ఒక మనిషికి సంబంధించిన అన్ని అంశాలు చూపించాలి. కానీ ఇక్కడ పాజిటివ్ కోణంలోనే ఉంటున్నాయి. అలాకాకుండా ఆ మనిషిలోనీ నెగెటివ్స్ కోణాన్ని కూడా చూపించాలి అని రవితేజ అన్నారు. అలాగే తాను కూడా ఒక నటుడి బయోపిక్ తెరెకెక్కించాలని అనుకున్నారట. ఎవరి బయోపిక్ అని అడగ్గా.. తాను ఆ నటుడు ఎవరో చెప్పలేదు. కాగా, ఈ ఇద్దరికి తాజా సినిమాలు ఈ నెలలో థియేటర్లలోకి రానున్నాయి. అక్టోబర్ 17న సిద్ధు నటించిన తెలుసు కదా రిలీజ్ కానుంది. నీరజ కోన తెరకెక్కించిన ఈ సినిమాలో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటించారు. మరోలైపు రవితేజ మాస్ జాతర సినిమా రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. ఆ సినిమా ఇదే నెల 31న విడుదల కానుంది.

# బేబమ్మ కెరీర్ డిసైడ్ చేసే సినిమాలు..!



ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌లో తొలి సినిమాతోనే పాపులర్ అయ్యింది కృతి శెట్టి. ఆ సినిమా తర్వాత శ్యాం సింగరాయ్, బంగార్రాజు సినిమాలు సక్సెస్ వచ్చినా ఆ తర్వాత మొదలైంది అసలు సినిమా. అప్పటి నుంచి లాస్ట్ ఇయర్ వచ్చిన మనమే వరకు కూడా కృతి శెట్టి సినిమా అంటే అది ఫ్లాపే అన్న విధంగా రిజల్ట్ ఉండేది. తెలుగులో స్టార్ డం వస్తే ఆ ఇంపాక్ట్ పాన్ ఇండియా లెవెల్‌లో ఉంటుందని గుర్తించి ఇక్కడ అవకాశాల కోసం ఎదురు చూస్తుంది అమ్మడు. ఐతే ఈలోగా కోలీవుడ్ నుంచి ఆఫర్స్ రాగా అవి చేస్తూ వస్తుంది కృతిశెట్టి. తమిళ్‌లో మొదట సైన్ చేసిన సినిమా జినీ. రవి మోహన్ లీడ్ రోల్‌లో వస్తున్న ఈ సినిమాలో కృతి శెట్టితో పాటు కళ్యాణి ప్రియదర్శన్ కూడా మరో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ సినిమాతో పాటు ఎల్.ఐ.కె. అంటూ ప్రదీప్ రంగనాథన్‌తో ఒక యూత్ ఫుల్ మూవీ చేస్తుంది అమ్మడు. విఘ్నేష్ శివన్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా తర్వాత కార్తితో వా వాతియార్ కూడా చేస్తుంది. ఐతే కృతిశెట్టి లక్కో ఏమో కానీ ఈ 3 సినిమాలు ఒకే మంత్‌లో రాబోతున్నాయి. కార్తి వా వాతియార్ డిసెంబర్ 5 వస్తుంటే.. ప్రదీప్ తో చేసిన ఎల్.ఐ.కె డిసెంబర్ 18న రిలీజ్ అవుతుంది. ఈ రెండిటితో పాటు రవి మోహన్ జినీ కూడా అటు ఇటుగా డిసెంబర్‌లోనే రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. కోలీవుడ్‌లో ఈ 3 సినిమాలతో తన టాలెంట్ చూపించబోతుంది అమ్మడు. కృతి శెట్టి కి ఈ 3 సినిమాలే చివరి అవకాశమని చెప్పొచ్చు. వీటిలో ఏది వర్క్ అవుట్ అయినా అమ్మడికి మరిన్ని అవకాశాలు వస్తాయి. ఒకవేళ తేడా వస్తే మాత్రం ఇక కెరీర్ చాలా రిస్క్‌లో పడినట్టు అవుతుంది. ఉప్పెన సినిమా తర్వాత వచ్చిన ప్రతి సినిమా చేస్తూ వచ్చింది కృతి. ఐతే అందులో కథాబలం ఉన్న సినిమాలు ఉన్నా ఎందుకో అమ్మడి బ్యాడ్ లక్ వల్ల వర్క్ అవుట్ కాలేదు. ఐతే తమిళ్‌లో రాబోతున్న 3 సినిమాలు ఒకదానికి మించి మరొకటి అనేలా ఉన్నాయి. ఆ సినిమాల్లో ఏ సినిమా సక్సెస్ అయినా కృతికి మళ్లీ మంచి క్రేజ్ వస్తుంది. తెలుగులో అమ్మడికి మంచి ఫాలోయింగ్ ఉన్నా అది సినిమా సక్సెస్ చేయడానికి సరిపోవట్లేదని మేకర్స్ అమ్మడిని పక్కన పెట్టేశారు.

# చీరకట్టులో సుహానా అందాలు.. ఏముందిరా బయ్!



ఫాలోవర్స్‌లో పాపులారిటీ దక్కించుకోవాలి అంటే నిత్యం చిట్టి పొట్టి బట్టలు వేసి అందాలను ఎరగా వేయడమే కాదు.. చీరకట్టులో కూడా అందాలు వలకబోస్తూ ఆకట్టుకోవచ్చని ఈ మధ్యకాలంలో పలువురు భామలు నిరూపిస్తున్నారు. సాంప్రదాయానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఈ చీరకట్టులో కూడా అందాలను చూపిస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. అసలే చీరకు ఎంతోమంది ఫాన్స్ ఉన్నారు. అలాంటిది తమ అభిమాన హీరోయిన్స్ ఇలా చీరకట్టులో కనిపిస్తే ఫ్యాన్స్ తట్టుకోగలరా? అమాంతం లైక్, షేర్ చేసేయరు.. ఇప్పుడు సరిగ్గా అలాగే చేస్తున్నారు కూడా. ఈ క్రమంలోనే ఇలా చీరకట్టులో అభిమానులను ఆకట్టుకుంటూ మరింత పాపులారిటీ తెచ్చుకుంటున్న భామలలో సుహానా ఖాన్ కూడా ఒకరు. బాలీవుడ్ బాద్షాగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న షారుక్ ఖాన్ కూతురిగా తనకంటూ ఒక గుర్తింపును అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ అవ్వడానికి ప్రయత్నం చేస్తున్న సుహానా ఖాన్. అందులో భాగంగానే పర్పుల్ కలర్ చీరలో తన అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ఎప్పుడు మోడ్రన్ డ్రెస్సుల్లో కనిపించే సుహానా ఖాన్ ఇలా సడన్గా చీరలో కనిపించేసరికి అభిమానులు సైతం ఆమె అందాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. పక్కా హీరోయిన్ మెటీరియల్ అంటూ ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. సుహానా ఖాన్.. 2000 సంవత్సరంలో మే 22వ తేదీన ప్రముఖ నటుడు షారుక్ ఖాన్, నిర్మాత గౌరీ ఖాన్ దంపతులకు జన్మించింది. ఈమె సోదరుడు ఆర్యన్ ఖాన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇటీవలే ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ అనే వెబ్ సిరీస్ తో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్నారు. అంతేకాదు అబ్రామ్ అనే తమ్ముడు కూడా ఉన్నారు. ఈమె తల్లిదండ్రులు ముస్లిం, హిందూ మతాలను అనుసరిస్తారు అన్న విషయం అందరికీ తెలిసిందే. ముంబైలోని ధీరూబాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్లో స్కూల్ విద్యను అభ్యసించిన ఈమె.. ఆర్డింగ్లీ కళాశాల నుండి ఉన్నత పాఠశాలలో పట్టభద్రురాలయ్యింది. న్యూయార్క్‌లోనే న్యూయార్క్ విశ్వవిద్యాలయం డిష్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చదివింది. తండ్రి స్టార్డం కారణంగా పుట్టుకతోనే మీడియా దృష్టిని ఆకర్షించిన ఈమె.. 2018లో ఓగ్ ఇండియా కవర్ పేజీపై దర్శనమిచ్చింది. అలాగే ది గ్రేట్ పార్ట్ ఆఫ్ బ్లూ అనే షార్ట్ ఫిలిమ్ ద్వారా నటన రంగ ప్రవేశం చేసింది. అంతేకాదు సౌందర్య సాధనాలు సంస్థ అయినా మేబెల్లైన్ న్యూయార్క్, రిలయన్స్ రిటైల్ కాస్మోటిక్ బ్రాండ్ టిరాకి బ్రాండ్ అంబాసిడర్ గా బాధ్యతలు చేపట్టింది. ఖుషి కపూర్ నటించిన ది ఆర్చీస్ అనే సినిమా ద్వారా నటిగానే కాకుండా గాయకురాలిగా కూడా పనిచేసింది. మొత్తానికైతే తండ్రి బాటలోనే ఇప్పుడు సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.

# అమ్మవారి ఆలయ అభివృద్ధికి పాటు పడండి

**- పూర్వజన్మ సుకృత ఫలితమే ఆలయ పాలక మండలిలో అవకాశం - చాముండేశ్వరి ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు - సామాన్య భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి - సామాన్య భక్తులకు సౌకర్యాల కల్పన పై దృష్టి సారించండి - గంగపట్నం ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అటు జొన్నవాడ కామాక్షమ్మ ఇటు గంగపట్నం చాముండేశ్వరి తల్లి, రామతీర్థం రామలింగేశ్వర స్వామి గండవరం ఉదయ కాళేశ్వర స్వామి లాంటి ధార్మిక క్షేత్రాలున్న కోవూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం తన అదృష్టమన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఇందుకూరు పేట మండలం గంగపట్నం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఆలయ పాలక వర్గ మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు మరియు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. శ్రీ చాముండేశ్వరి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్ల సమక్షంలో దేవాదాయ శాఖ అధికారులు చాముండేశ్వరి చాముండేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ ఛైర్మెన్‌గా గుండాల కృష్ణా రెడ్డితో పాటు మరో 11 మంది ఆలయ కమిటిసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అమ్మవారి ఆలయంలో భోజనశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నూతనంగా బాధ్య తలు స్వీకరించిన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ పాలక మండలి సభ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంతో ప్రాశస్తం కలిగిన అమ్మవారి ఆలయ పాలక మండలిలో అవకాశం అంటే పూర్వజన్మ సుకృత ఫలితమేనన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు వసతులు, సౌకర్యాలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆలయ ఆచార వ్యవహారాలకు భంగం కలగకుండా చూడాలన్నారు.

అమ్మవారి ఆస్థులను పరిరక్షించాలని కోరారు. గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు, అధికారులను సమన్వయం చేసుకొని అమ్మవారి ఆలయ అభివృద్ధికి పాటు పడాలని పాలక మండలి ఛైర్మెన్ మరియు సభ్యులకు సూచించారు. తన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వివాదాలకు తావు లేకుండా ఆలయ కమిటి బాధ్యతలు నిర్వహించాలని కోరారు. గంగపట్నం గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో అండగా వుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. ఆలయ కమిటి ఛైర్మెన్‌గా తనకు అవకాశమిచ్చిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ఛైర్మెన్ గుండాల కృష్ణా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. చిత్తశుద్ధితో తన బాధ్యతలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ తాతా శ్రీనివాస రావు, ఇందుకూరుపేట, బుచ్చిరెడ్డి పాళెం రూరల్ మరియు అర్బన్, కోవూరు, విడవలూరు, కొడవలూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏటూరి శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి,నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, సర్పంచులు యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జీలతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీలో స్మార్ట్ స్ట్రీట్ ప్రారంభం గ్రాండ్ సక్సెస్

**- నెల్లూరు సిటీకి పది రోజులు ముందుగానే దీపావళి పండుగ : కిషోర్ గునుకుల-జనసేన**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** చాలా సంతోషంగా ఉంది నారాయణ సార్... కూలి పని చేసుకునే వాళ్ళం షాపులు ఇప్పించారు.మీ దయ తో నేను షాపు ఓనరు అని గర్వంగా చెప్పుకుంటాం.. మీ పేరుని నిలబెట్టు నిలబెడతాం...అంటూ పేదల ఆనందోత్సాల మద్య ఎంతో సంబరంగా...మాటలు చెప్పే నాయకులను ఎంతో మంది చూశాము.. మొదటిసారిగా 120 మంది కుటుంబాలకు ఒకేసారి ఉపాధి చూపించిన కేటమి నాయకులని మొదటిగా చూస్తున్నాం...

సంపద సృష్టించటం అనేది గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు,గౌరవ మున్సిపల్ శాఖా మాత్యులు శ్రీ పొంగూరు నారాయణ గార్ల సంకల్పం...వారి సంకల్ప సాకారం మొదలైంది.

నెల్లూరు మైపాడు రోడ్ వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ ను వర్చువల్ పద్ధతి లో ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను సృష్టించాలి అన్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నినాదాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ముందుండి నడిపించి మొదట విడతగా నెల్లూరులో 120 స్మార్ట్ షాపులను ప్రారంభ ఏర్పాట్లను పరవేక్షించిన మున్సిపల్ శాఖా మాత్యులు పొంగూరు నారాయణ గారు మరియు కలెక్టర్ హిమాన్షు శుక్లా గారు, కమిషనర్ ఓ నందన్ గారు,మెప్మా మరియూ ప్రభుత్వ అదుకారులు...నారాయణ అంటే నమ్మకం అంటూ గెలిపించిన పేదల మోము లో అనలైన చిరునవ్వును ఈరోజు చూసాం...ప్రారంభమైన ప్రతి షాపు దగ్గరికి వెళ్లి ఇంకా పెద్ద వ్యాపారాలు మీరు చేయాలి అని ప్రోత్సహించిన మున్సిపల్ శాఖా మాత్యులు పొంగూరు నారాయణ గారితో కలిసి పాల్గొనడం ఎంతో సంతోషకరం..

సిటీ పర్యవేక్షులుగా పనిచేసేందుకు అవకాశం ఇచ్చిన జిల్లా పర్యవేక్షకులు, AP TIDCO చైర్మన్ వేములపాటి అజయ్‌కి హృదయపూర్వక నమస్కారాలు...ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, అధికారులతో కలిసి పాల్గొన్న జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున్ యాదవ్,ఎఎంసి డైరెక్టర్ విజయలక్ష్మి గునుకుల,జనసేన నాయకులు బెల్లపు సుధా మాధవ్,గుర్రం కిషోర్, కేదారి మనోజ్,బాలు,నరహరి,పేనేటి శ్రీకాంత్,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెంలో అగ్నిప్రమాద బాధితులను ఆదుకున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

**- సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**

**- కాలిపోయిన ఒక్కో ఇంటికి 25 వేల ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేత**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలం రాజుపాలెం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో 4 ఇళ్ళు కాలి బుగ్గయిపోయాయి. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. అధికారులను సహాయక చర్యలకు ఆదేశించారు. దగ్ధమైన ఒక్కో ఇంటికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం తరుపున ఇల్లు మంజూరు చేయిస్తామమని బాదితులకు హామీ ఇచ్చారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణతో పాటు సరైన మెనూ అందించాలి




**దుమ్ముగూడెం, (రాజధాని వార్తలు):** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వారి ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందించి ఇప్పటి నుండే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం అయ్యేలా సంబంధిత హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇంచార్జ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. శనివారం నాడు దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని పరిసరాలు మరియు వంటగది, సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్ పరిశీలించి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము సమయానుకూలంగా ఆహార పదార్థాలు అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని, వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకూడదని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని అందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎంకు ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆరోగ్యరీత్యా ప్రత్యేక వైద్య పరీక్షలు చేయడానికి ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఏఎన్ఎంలకు సరఫరా చేసిన మెడికల్ కిట్లను పరిశీలించి విద్యార్థులు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో చేస్తున్నందున పాఠశాల పరిసరాలు మరియు తరగతి గదులు శుభ్రంగా ఉండేలా చూసి విద్యార్థులకు ఉన్న సిబ్బంది తోటే సమయానుకూలంగా వంట చేయించి పెట్టాలని, విద్యార్థుల చదువుకు మాత్రం భంగం కలగకుండా చూడాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థులకు సరఫరా చేసేముందు హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే వారికి వడ్డించాలని అన్నారు. అనంతరం డివిజన్ స్థాయి క్రీడలలో పాల్గొని ఈనెల 16, 17 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన నాగేంద్రబాబు వాలీబాల్, కోర్సా సాయిరాం కోకో క్రీడలలో పాఠశాల నుంచి ఆడటానికి వెళ్తున్నందున వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం నరసింహారావు,పిడి బట్ట హరికృష్ణ, పీఈటి గంగారాం, సిఆర్టి సునీత, కంప్యూటర్ ఆపరేటర్ కోటేశ్వరరావు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి



**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** స్పెషల్ జ్యుడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు ప్రపంచ బాలిక దినోత్సవం అక్టోబర్ 11 సందర్భంగ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, పాల్వంచలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని తెలిపారు. బాలికల విద్య, వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం వెనుక ఉద్దేశం, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ మాట్లాడుతు ప్రతీ బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని చెప్పారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలలు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112 ద్వారా సమాచారం ఇవ్వాలని బాలికలకు కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సి డబ్ల్యూ సి మెంబర్ సాదిక్ పాషా , కళాశాల ప్రిన్సిపల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య,సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక విద్య సమాజాభివృద్ధికి మూలాధారం : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## - బాలికలు ఏ రంగంలోనూ మగవారికి తీసిపోరు - ఆపరేషన్ సింధూర్‌ను ముందుండి నడిపించిన కలనల్ సోఫియా ఖురేషి మనందరికీ ఆదర్శం - త్రివిధ దళాలలోనూ మహిళ కీలకపాత్ర పోషిస్తున్నారు









**బొండపల్లి/గజపతినగరం, (రాజధాని వార్తలు):** సమాజ గమనాన్ని మహిళలు తీర్చిదిద్దగలుగుతారని, సమాజంలో ఆడపిల్లలకు కల్పించే అవకాశాలపైనే సమాజ పురోగతి ఆధారపడి ఉంటుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బొండపల్లి మండలం ఒంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జరిగిన సభకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు ఏ రంగంలోనూ మగవారికి తీసిపోరని, బాలికలకు సక్రమమైన విద్యను అందించగలిగితే అన్ని రంగాలలో రాణించగలరన్న విషయం ఇప్పటికే అనేకమార్లు రుజువైందని మంత్రి చెప్పారు. దేశ రక్షణలో కీలకపాత్ర పోషించే త్రివిధ దళాల్లో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. దేశ ప్రధాని పిలుపు మేరకు ఆపరేషన్ సింధూర్ ను ఆచరణలో పెట్టిన మహిళలు ప్రపంచ దేశాల్లో భారతదేశం తల ఎత్తుకునే విధంగా చేశారని ఆయన చెప్పారు. బాలికలు బాగా చదువుకుని వృద్ధిలోకి రావడం ద్వారా మొదటగా కుటుంబాన్ని, తరువాత సమాజాన్ని, దేశాన్ని సక్రమమైన దారిలో నడిపించగలరని మంత్రి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మహిళ పట్ల అపారమైన నమ్మకం ఉందని, ఇందులో భాగంగానే 30 ఏళ్ల క్రితం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి పదిమంది మహిళలు ఒక చోట చేర్చడం ద్వారా, వారంతా సమిష్టిగా చర్చించుకుని వృద్ధిలోకి వచ్చే కార్యక్రమాన్ని నాడు రూపకల్పన జరిగిందని ఆయన చెప్పారు. యువనేత నారా లోకేష్ విద్యా శాఖ, ఐటి సాంకేతిక శాఖ మంత్రిగా విద్యా రంగంలో సమూల మార్పులు తెస్తున్నారని, అన్ని రంగాల్లో సాంకేతికతను పెంపొందిస్తూ ఉపాధి అవకాశాలను గణనీయంగా పెంచుతున్నారని మంత్రి శ్రీనివాస్ వివరించారు. కూటమి ప్రభుత్వం బాలిక విద్యకు, మహిళల ఉద్యోగ ఉపాధి అవకాశాలకు చేస్తున్న కృషిని వినియోగించుకుని వృద్ధిలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మారుతున్న కాలంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల తోపాటు పెట్టుబడుల రంగంలోను ముందుకు వచ్చి మహిళలు వ్యవస్థల స్థాపనకు నడుం బిగించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఒంపల్లి గ్రామానికి చెందిన తుంపల్లి మాళవిక, లండా ధన్విత శ్రీ, శిరిపురపు నిరీక్షిత, పిల్లా మోక్షిత, ఉప్పాడ గ్రీష్మ, ఇలాపు యశస్విత లకు పోస్ట్ ఆఫీసులో అకౌంట్లు ప్రారంభించి మొదటి నెల మొత్తాన్ని రూ. 30,000 లు మంత్రి స్వయంగా చెల్లించారు. ఈ అకౌంట్లను ఒక్కొకరు నెలకు రూ. 5000 వంతున సక్రమంగా చెల్లించుకుని భవిష్యత్తులో ఆ బాలికల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని మంత్రి వారి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా సుకన్య సమృద్ధి యోజన పాస్ పుస్తకాలను లబ్ధిదారుల తల్లిదండ్రులకు మంత్రి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. గంట్యాడ మండలం గుడివాడకు చెందిన బర్ల ప్రసన్నకుమార్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ లో మూడేళ్ల పాటు ప్రీమియం చెల్లించి అకాల మరణం చెందిన నేపథ్యంలో ఆయన భార్య బర్ల ఎరినమ్మకు రూ. 6,17,983 ఇన్సూరెన్స్ మొత్తం కు చెందిన చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. వక్తలు మాట్లాడుతూ మహిళల చట్టాలను వివరించారు. ఆడపిల్లల భద్రత, బాలికల పౌష్టికాహారం, ఆరోగ్య సమస్యలు- తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన, మహిళా సాధికారతను వివరిస్తూ ఏర్పాటుచేసిన స్టాళ్లు పరువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, డి ఆర్ డి ఏ పి.డి శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం & హెచ్ ఓ సూర్యనారాయణ, ఒంపల్లి సర్పంచ్ నారాయణమ్మ, ఎమ్మార్వో రాజేశ్వరరావు, ఎంపీడీవో గిరిబాల, డివిజనల్ పోస్టల్ ఇనస్పెక్టర్ ఉపేంద్ర, సిడిపిఓ ఉమాభారతి తోపాటు పలువురు అధికార, అనధికార ప్రముఖులు, స్థానిక ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సి ఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు రూ.6,78,673 విలువైన చెక్కులను అందించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్





**గజపతినగరం/విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆపదలో ఉన్న బాధితులను అదుకోవడంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన రూ. 6,78,673 ల విలువైన 11 చెక్కులను లబ్ధిదారులకు శనివారం మంత్రి శ్రీనివాస్ అందజేశారు. దత్తిరాజేరు మండలం పెదమానాపురం గ్రామానికి చెందిన గంటా రవికుమార్ నాయుడుకు రూ. 1,05,547.దత్తిరాజేరు మండలం తాడెందొరవలస గ్రామానికి చెందిన పూడి సత్యనారాయణ రూ. 56, 309. దత్తిరాజేరు మండలం చిన్నకాద గ్రామానికి చెందిన ధూళి అప్పన్న రూ. 30,000. దత్తిరాజేరు మండలం పెదమానాపురం గ్రామానికి చెందిన పతికాయల సూరమ్మ రూ. 60,000. దత్తిరాజేరు మండలం మరడాం గ్రామానికి చెందిన కుప్పా శ్రీనివాసరావు రూ. 86,308 దత్తిరాజేరు మండలం ఇంగిలాపల్లి గ్రామానికి చెందిన గాడి అప్పలనాయుడు రూ. 50,227 గజపతినగరం మండలం కెంగువ గ్రామానికి చెందిన మండల రాములమ్మ రూ. 66,883 గంట్యాడ మండల కేంద్రంలో చెందిన మందపాటి రామచంద్రరాజుకు రూ. 40,000. జామి మండలం సోమయాజులపాలెం గ్రామానికి చెందిన రాయవరపు అప్పారావు రూ. 40,000.పూసపాటిరేగ మండలం బిజిపేట, కొండాడ గ్రామానికి చెందిన గుర్రాల గరగమ్మ రూ. 36,365. జామి మండలం అన్నంరాజుపేట గ్రామానికి చెందిన అమిరపు అజయ్ రూ. 1,06,984 వీరందరూ అనారోగ్య సమస్యతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది వున్నారు.

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వీరికి రూ. 6,78,673 ఆర్థిక సాయం మంజూరు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జారీచేసిన 11 చెక్కులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు గజపతినగరం మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

# భీమిలి అభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ఎమ్మెల్యే గంటా : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు





**భీమిలి, (రాజధాని వార్తలు):** భీమిలి నియోజకవర్గాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధే చేయడమే లక్ష్యంగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఒక ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.విద్య మరియు ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ భీమిలి కేజిబివి పాఠశాల సందర్శన సందర్భంగా అధ్వాన్నంగా ఉన్న రోడ్డును చూసి చలించారని అన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచనలు మేరకు వెంటనే రోడ్డు నిర్మానానికి గ్రాంటు విడుదల చేశారని అన్నారు. దొరతోట రోడ్డు నుండి కేజిబివి పాఠశాల మీదుగా 1 కోటి 91 లక్ష 35 వేల రూపాయల అంచనా వ్యయంతో రోడ్డును గతంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా శంకుస్థాపన చేశారని గంటా నూకరాజు తెలియజేసారు. నేడు రోడ్డు పనులు ప్రారంభించామని వారం రోజులలోగా మొత్తం రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని ఈ రోడ్డు నిర్మాణం ద్వారా చుట్టు ప్రక్కల ఉండే అనేక గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. 2014-19 మధ్య కాలంలో విద్యాశాఖ మంత్రిగా ఉండేటప్పుడు ఎంతలా నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసారో, ఇప్పుడు అంతకంటే ఉత్సాహంగా నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్నారని అనుక్షణం ప్రజలమధ్య ఉంటూ ప్రతీ మండలం, గ్రామాన్ని కూడా సందర్శిస్తూ అభివృద్ధికి బాసటగా నిలుస్తున్నారని అభివృద్ధి అంటే గంటా....గంటా అంటే అభివృద్ధి అనే పేరును పునరావృతం చేసిన గంటా సార్ కి మా భీమిలి నియోజకవర్గం ప్రజల తరపున హృదయ పూర్వక ధన్యవాదములు అని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ ఇంజనీర్ వెంకట వాసు, డి.ఈ. సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్‌తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, జలగడుగుల మురళి, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, శీరపు మహేష్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఆడపిల్ల సుకన్య ఖాతా తెరవాలి : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## - కార్యక్రమంలో పాల్గొన్న పోస్టల్ ఇన్స్పెక్టర్ బొద్దుల సురేంద్ర





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** సుకన్య సమృద్ధి యోజన ఖాతాను అర్హత ఉన్న ప్రతి బాలిక పేరు మీద తల్లిదండ్రులు పోస్ట్ ఆఫీసులో తెరవాలని,ఇది మంచి పథకమని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బొండపల్లి మండలం ఓంపిల్లి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో గ్రామంలోని ఆడపిల్లలకు పోస్ట్ ఆఫీసు సుకన్య సమృద్ధి యోజన ఖాతాను తెరిపించారు.మొదటి డిపాజిట్ గా 5000 రూపాయలను పెట్టీ తెరిచారు.అనంతరం పోస్టల్ అధికారులు ఖాతా పుస్తకాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు.అదే విధంగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకొని ఇటీవలే మృతి చెందిన భీమాదారుని కుటుంబానికి 6,17,983/బి రూపాయల చెక్కును మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో గజపతినగరం పోస్టల్ ఇన్స్పెక్టర్ బొద్దుల ఉపేంద్ర,మెయిల్ ఓవర్సీర్స్ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఉపేంద్ర పాల్గొన్నారు.

# వయోధిక పాత్రికేయుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా మాజీ అధ్యక్షుడు "బొర్రా" కన్నుమూత

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** వయోధిక పాత్రికేయుడు, ఎపియుడబ్ల్యూజే మాజీ జిల్లా అధ్యక్షుడు బొర్రా సత్యనారాయణ (80) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కొద్ది రోజులుగా చికిత్స పొందుతున్న సత్యనారాయణ రాత్రి పదిన్నర గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. శనివారం స్వగ్రామమైన గజపతినగరంలో ఆయన అంత్యక్రియలు ఘనంగా ముగిశాయి. సత్యనారాయణ ఈనాడు, ఆంధ్ర పత్రికలకు పనిచేశారు. అదేవిధంగా ఆంధ్రభూమి పత్రికకు సుదీర్ఘకాలం గజపతినగరం విలేకరిగా పనిచేశారు. అంతేగాక ఉమ్మడి విజయనగరం జిల్లా ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షునిగా కూడా సేవలందించారు. 1980 నుండి 83 వరకు ఈనాడు, 83 నుంచి 85 వరకు ఆంధ్రప్రభ, 1986 నుండి సుదీర్ఘకాలం ఆంధ్రభూమి విలేకరుగా పనిచేస్తూ పలు సేవలు అందించారు.ఆయన కుమారుడు నరసింగ రావు, అల్లుడు భక్తి సమాచారం నాగరాజు కూడా పాత్రికేయ రంగంలో ప్రస్తుతం పని చేస్తున్నారు. సీనియర్ పాత్రికేయుడు సత్యనారాయణ మృతి పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి, జనసేన పి.ఎ.సి సభ్యురాలు పడాల అరుణ, మాజీ శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య, ఏఎంసీ చైర్మన్ పి.వి.పి గోపాలరాజు, ఎంపీపీ బెల్లన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, మండల నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాధరావు మాజీ ఎంపీపీలు కంది తిరుపతి నాయుడు, మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గజపతి నగరం సీనియర్ పాత్రికేయులు ఎస్. నాగభూషణరావు, కె.



రామసత్యం, టీ.శ్రీనివాసరావు, సిరువూరి శ్రీనివాస్ రాజు, వి. కోటేశ్వరరావు, సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు దిమిలి అచ్యుతరావు, శివప్రసాద్, పంచాది అప్పారావు మహాపాత్రో, శర్మ తదితరులు కూడా తమ సంతాపం తెలిపారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ దా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, దోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# జొన్నలగడ్డ రాజుకు గౌరవ డాక్టరేట్




**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం, గురజనాపల్లి గ్రామాభివృద్ధి పట్ల అంకితభావంతో 'స్వచ్ఛ గురజనాపల్లి, మానవత్వం స్వచ్ఛంద సేవా సంస్థలు' స్థాపించి, గ్రామంలో ప్లాస్టిక్ రహిత వాతావరణం, అన్నదానం, విద్య, వైద్యం, వసతి, ఆసరా, రక్తదానం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండర్ జోన్నలగడ్డ రాజుకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ (పాండిచ్చేరి) నుండి గౌరవ డాక్టరేట్ పట్టా లభించింది. పాండిచ్చేరిలోని కుంభ కళింగ ఆడిటోరియంలో ప్రముఖుల చేతుల మీదుగా ఈ గౌరవ డాక్టరేట్‌ను జోన్నలగడ్డ రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, గురజనాపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థులు, చేయూత అధ్యక్షుడు డాక్టర్ ఎం. రవి కుమార్, చేయూత కార్యదర్శి ఎం. అలీమ్, చేయూత కార్యవర్గ సభ్యుడు చింతా నారాయణమూర్తి, గ్రామ ప్రజలు, బంధు మిత్రులు, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామం, సమాజం కోసం అంకితభావంతో సేవలందిస్తున్న డాక్టర్ జోన్నలగడ్డ రాజుకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పూర్తి స్థాయిలో వార్డుల అభివృద్ధి : ఎమ్మెల్యే



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణ పరిధిలో అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం ద్వారా ముందుకెళుతున్నట్టు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సామర్లకోట పట్టణంలోని 28వ వార్డులో నూతన రోడ్ల నిర్మాణానికి ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం మున్సిపల్, ప్రభుత్వ నిధులు రూ. 10 కోట్ల నిధులతో రోడ్లు డ్రైనేజీలను నిర్మించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరో రూ. 15 కోట్లతో పట్టణంలోని అన్ని డ్రెయిన్ల నిర్మాణాలు చేపట్టానున్నట్టు చెప్పారు. ప్రధానంగా దళిత వార్డుల్లో డ్రెయిన్‌ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, భీమేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, జనసేన పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, తెదేపా గౌరవధ్యక్షులు అడబాల కుమారస్వామి, సొసైటీ ప్రెసిడెంట్ పైణ్ణి శ్రీనివాసరావు, తెదేపా కౌన్సిలర్ బలుసు వాసు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దాహం తీర్చిన మన సిరమ్మ
# - మంచి మనస్సు చాటుకున్న మన సిరమ్మ





**విజయనగరం, (రాజధాని వార్తలు):** తమ కుటుంబంలో పనిచేస్తున్న వారిని సొంత మనుషుల్లా చూసుకోవడం చిన్న శ్రీను కుటుంబానికే చెల్లింది.ఆయన ముద్దుల తనయ సిరమ్మ కూడా అదే బాటలో నడుస్తూ తండ్రికి తగ్గ కూతురు అనిపించుకుంటున్నారు. శుక్రవారం జరిగిన సంఘటనే దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. తమ కుటుంబంలో వ్యక్తిగత సహాయకురాలుగా పనిచేస్తూ తమతో కలిసిపోయిన చందక భారతికి తన సొంత నిధులతో నీటి బోరును నిర్మించి శాశ్వతంగా దాహం తీర్చారు. అంతేకాకుండా ఇంట్లో టీ.వి.కూడా గతంలో కొని ఇచ్చారు. ఇలా వారి ఇంట్లోని కష్ట, సుఖాలులో పాలు పంచుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఎన్నో విధాలుగా ఆదుకొన్నారు మన సిరమ్మ. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తుని టు శబరిమలై సైకిల్ యాత్ర









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మా స్నేహితుడు, సన్నిహితుడు, తుని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా బుల్లెట్ వాసుని నియమించాలని సైకిల్ పైన తుని నుంచి శబరిమలైకి బయలుదేరామని తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సైకిల్ మీద వెళ్లడం 9వ సారి. నడిచి 8 సార్లు వెళ్ళానని 66వ దీక్షగా అయ్యప్ప స్వామి అంటే నాకు చాలా ఇష్టం నేను మొక్కుకున్న మొక్కలన్నీ అయ్యప్ప స్వామి తీర్చారు. కావున ఈసారి మా శ్రేయోభిలాషి, తుని జనసేన పార్టీ తరపున నల్లం బుల్లెట్ వాసుని నియమించాలని శబరిమలైకి వెళ్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా నెల్లూరులో శివాజీ యూత్ ఫౌండేషన్ చైర్మన్ మోపూరు భాస్కర్ నాయుడు స్నేహితులు లక్ష్మణ్ రవిచంద్ర నన్ను ఘనంగా సన్మానించి మాకు ఫ్రూట్స్, డ్రింక్స్ ఇచ్చి ఆశీర్వదించి సాగనంపారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan